మీరు మెట్రిక్యులేట్‌లు-
కాదా! కానిచో
మెట్రిక్యులేషన్ S.S.L.C. పరీక్షంప
క్లాసుల్లోను, పోస్టుద్వారాను, గ్యారంటీ దాం
షక్రింద ప్రత్యేక శిక్షణ నొసంగబడును.
ఇంతవరకు ఏవిధదివిన సరే,
ప్రిన్సిపాల్,
సెంట్రలు బ్యూటోరియల్ కాలేజి,
అరండలుపేట, గుంటూరు.

ఆంధ్రపత్రిక.

3/6291

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. FRIDAY. 27th July, 1945. No. 99. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

రామ్ నారాయన్
బెనర్జీ అండ్ సన్
మీ ఆర్డర్లను నిర్వహించుటకు
వేచి యున్నాము. షుగర్ కేన్
మిల్లు, కాస్టర్ ఆయిల్ ప్రెస్,
రఫ్ కాస్టింగు, కంప్లీటు.
పోతలలో స్పెషలిస్టులు.
సోల్ ప్రొప్రయిటరు :
Madan Mohan Banerjee,
Ram Narain Banerjee & Son.
P O Howrah, Bengal

ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ అరెస్టు

సరిహద్దుగాంధిపై పంజాబ్ ప్రభుత్వ వింతచర్య

అటక్‌జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తరువును ఉల్లంఘించినారని నెపం

పెషావరు, జూలై 25: సరిహద్దురాష్ట్ర గాంధీయైన ఖాను అబ్దుల్ గఫూరుఖాను గారు పంజాబురాష్ట్రములోని పట్టాపు జిల్లాలోనికి ప్రవేశింపరాదని అట్టాపుజిల్లా మేజిస్ట్రేటుగారు నిషేధపు టుత్తరువును జారీచేసిరి. ఈ ఉత్తరువును వారు ఉల్లంఘించిరనే కారణం చేత అట్టాపుజిల్లా మేజిస్ట్రేటు గఫూరుఖాను గారిని అరెస్టు చేయించారు. వీరిని కాంబెలుపూరుకు తీసికొని వెళ్లిరని ఒక వార్తవల్ల తెలియుచున్నది. ఆయనను కోహాట్ జిల్లాలోని ఖుషాబ్‌గర్‌కు తీసికొని పోయిరనియు అచటినుండి విడిచిపెట్టుదురనియు మరొక వార్తమూలంగా తెలియుచున్నది.

ఖాన్ అబ్దుల్ గఫూరుఖానుగారున్ను సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు అన ఖాన్ అలీనుల్ ఖాను గారున్ను సరిహద్దురాష్ట్ర పార్లమెంటరీ కార్యదర్శియైన ఖాన్ అమీరు మొహమ్మదు ఖానుగారున్ను కలిసి హజారా జిల్లాలో పర్యటనను చేయుటకు బయలుదేరి వెళ్లిరి. పంజాబులో చేరిన అట్టాపు జిల్లాలోనికి రాకూడదని అనటి కలెక్టరు నిషేధించాడు.

సరిహద్దురాష్ట్ర వాలంటీర్లు సత్యాగ్రహమునకు తయారు

సరిహద్దురాష్ట్ర కాంగ్రెసుకమిటీ యాజమాన్యమున నేటిరాత్రి పెషావరులో సభ జరిగింది. అబ్దుల్‌గఫూరుఖాను పంజాబు గవర్నమెంటుచే అరెస్టు చేయబడినందుకు గఫూరు ఖాను గారిని అభినందించుచు తీర్మానం చేయబడెను. సరిహద్దురాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ ప్రెసిడెంటను ఖాన్ అలీ ఖానుగారు ఉపన్యసిస్తూ ఎలాటిసందర్భములో గఫూరుఖానుగారు అరెస్టుచేయబడిరో వివరించారు. గఫూరుఖానుగారిని విడుదలచేయవలసినదిగా పంజాబు గవర్నమెంటును ఒత్తిడిచేయుటకై ఎర్రచొక్కాల వాలంటీర్లు అట్టాపు వంతెనవద్దకు పోవుచున్నారని కూడా అలీనుల్ ఖానుగారు సభలో చెప్పారు.

పంజాబు అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీనాయకులగు లాలా భీమసేనచారు

2 వ పేజి చూడుడు

జపాన్ ఆయువుపట్టు మీద ఆఖరు దెబ్బ

నౌకాయుద్ధంలో ఆఖరుదశారంభం

'పెరల్ హార్బర్' ద్రోహానికి తగినశాస్తి

న్యూయార్కు, జులై 25: పసిఫిక్ ప్రాంతపు నౌకాయుద్ధంలో నూతనదశ ప్రారంభమైందని అమెరికన్ తృతీయ నౌకాదళాధిపతి అడ్మిరల్ హాల్సె యీ దినం ప్రకటించాడు.

అడ్మిరల్ హాల్సె జపానుకు ఆవలగా తన యుద్ధనావలోనుంచి అమెరికాకు ప్రసారంచేస్తూ పసిఫిక్ నౌకాదళం జపాను హృదయంమీద ఆఖరుదెబ్బ ప్రారంభించినట్లు తెలిపెను.

అడ్మిరల్ హాల్సె యీ ముఖ్యమయిన ప్రకటన చేస్తూఉండేటప్పుడే బలమయిన బ్రిటిష్ అమెరికన్ నౌకాదళాలు 2,300 మైళ్లపొడుగున స్టైబీరియానుంచి జపాను కోస్తావరకును, చైనా ఆగ్నేయంవరకును ఆయత్తమై బ్రహ్మాండంగా దెబ్బ తీయటానికి సిద్ధమై యుండెను.

బ్రిటిష్ అమెరికన్ నౌకావాహకవిమానాలు జపాన్ భూభాగమైన హొన్షూద్వీపమందలి కురే, కోబ్ పరిసరములలోనుండిన జపాను యుద్ధనావలపై తిరిగి దాడులు జరిపాయి. వానిమూలాన కనీసం 6 జపాను యుద్ధనావలు పాడైనవి.

హోన్షూ దక్షిణదిశయందు కుషిమోటో వద్ద విమాన స్థావరము, ఒక నీటి విమానాల స్థావరము తీవ్రంగా ముట్టడింపబడినవి.

పెరల్ హార్బరు ఉదంతానికి తగిన శాస్తి

పెరల్ హార్బరు ఉదంతానికి ప్రతిక్రియగా జపానుకు అటువంటి నష్టమే కలిగించే ఉద్దేశ్యంతో బ్రిటిష్ అమెరికన్ నౌకాదళాలు జపాను సముద్రాలలో యిప్పుడు వ్యవహరిస్తున్నాయని తెలుపబడుచున్నది. ఈ నౌకా సైనిక ముట్టడులలో మంచి ఫలితాలు చేకూరుచున్నవి. ఒక జపాను విమాన వాహక నావకు బాగా దెబ్బతగిలెను. ఈ 15 రోజులకుండి సుమారు 9000 నౌకావాహక విమానాలు 7 మార్లు విస్తారమైన దాడులు సాగించినవి. యుద్ధనావలు 5 సార్లు జపాను కోస్తా ప్రదేశాలను ముట్టడించాయి. సుమారు 3000 గాలికోటవిమానాలు, 7 పెద్ద దాడులు జరిపి విశేషస్థానాలు కలుగజేసినవి. మొత్తమీద 30000 టన్నుల బాంబులు ఫిరంగిగుండ్లు శత్రుప్రాంతాలమీద వర్షింపబడెను.

యూరోపుపై ఆంగ్లో అమెరికన్ విమానదాడులు ఏ విధంగా జరిగినో ఆ రీతినే జపానుమీద యీ దాడులు జరుపబడునట.

జపానుపై రష్యా యుద్ధప్రకటన

తగు సమయం కోసం నిరీక్షణ

పోట్స్‌డామ్, జూలై 24: నాయకత్రయ సమావేశం ఇంతవరకూ సాధించిన దాని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ చాలా సంతోషించాడని ఆయన అంతరంగికులవల్ల తెలుస్తోంది.

ట్రూమన్ అంతర్జాతీయ రంగంలో కొత్తవాడే అయినప్పటికీ, ఆయన చాటూ మాటూ లేనిధోరణి చర్చిల్, స్టాలిన్లకు నచ్చింది.

ఇప్పుడు వినవస్తున్న ముఖ్యప్రశ్నలు ఇవి: పసిఫికులో త్వరలో విజయం చేకూరేటట్లు సాయపడడానికి రష్యా ఏమి చేయనున్నది? నాయకత్రయ సమావేశం ఇంకెంతకాలం జరుగుతుంది?

జపానును ఓడించడంలో తమదేశం కూడా పాల్గొంటుందని రష్యను వర్గాలలో సూచిస్తున్నారు. కాని, తగిన సమయం వచ్చేవరకూ తమ ఉద్దేశాలను బయటపెట్టమంటున్నారు.

బ్రిటను, రష్యాలను ఒకతాటిమీద నడిపించాలని ట్రూమను అభిమతం. యూరోపు పునర్నిర్మాణానికి అమెరికా ఆర్థిక సహాయం అవసరమన్నది. ఈ సందర్భంలో ఆయనకు ఊతగా ఉన్నది.

ప్రాచ్యయుద్ధంలో రష్యాజోక్యం

మిత్రసేనల ఉపయోగానికి నౌకావైమానిక కేంద్రాలు

నాయకత్రయ సమావేశనిర్ణయం

లండన్, జులై 25: మిత్రవిమానాలు టోకియోమీద బాంబులు వేసేందుకు ఇక త్వరలోనే రష్యా స్థావరాలను ఉపయోగించ వచ్చునని, ఇది నాయకత్రయ సమావేశం ఫలితమేనని 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక రాజకీయ విలేఖరి వ్రాశాడు.

జపాన్‌తో ప్రత్యక్షంగా యుద్ధానికి దిగకుండా, వ్లాడివాస్టక్ ప్రాంతంలోని ఆధారాలను బ్రిటన్ అమెరికాలు ఉపయోగించుకొనేందుకు అంగీకరించడంద్వారా రష్యా పసిఫిక్ యుద్ధలో పాలిపంచుకొనే సూచనలు కనపడు చున్నాయని అతడువ్రాశాడు.

పోట్స్‌డామ్ సమావేశం ఫలితంగా రష్యా జపానుపై యుద్ధం విషయమై ఒక నిర్ణయానికి రావచ్చునని లోపాయికారీగా వస్తున్న వార్తలను బట్టి తెలుస్తున్నదని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

ఈ వార్తలు అధికార రీత్యా ధృవపడకపోయినప్పటికీ, జపాన్ యెడల రష్యా వైఖరిని గురించి నాయకత్రయం చర్చిస్తున్నారనీ, కాని సన్నాహాలను గురించి ఆలోచిస్తున్నారనీ వచ్చిన సూచనలకు అనుగుణంగా ఉన్నాయనీ అతడువ్రాశాడు.

రష్యా సోకా స్థావరాలలో వ్లాడివాస్టక్ మొట్టమొదట చెప్పుకోదగినది. రష్యా విమానాశ్రయాలలో కూడా అదే విస్తారమైన వైశాల్యం గలది. ఈ రేవుపట్నంనుంచి టోకియోకుదూరం 700 మైళ్ళలోపు. జపాన్ దీవులలో ఉత్తరభాగాన్న హోక్కైడోకు దీవి ఇక్కడికి 400 మైళ్ళలో ఉంది. పైగా ఈ రేవుపట్నం జపాన్ అధీనంలోని మంచూరియా, కొరియాల సరిహద్దును ఆనుకొని ఉన్నది.

(2 వ పేజీ చూడుడు)

సంతాన ప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రిమండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" పీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
పి. డి. టి. పో. బా. 31, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA
C. D. T. Post Box 34, DELHI.

మిత్రరాజ్యాలకు జపాన్ సంధిసూచన

అమెరికాను ద్దేశించి టోకియో రేడియో ప్రకటన

"షరతులు తేలికగా ఉంటే సంధికి జపాన్ సిద్ధం"

అట్లాంటిక్ సూత్రాలను అమలుపరుస్తామన్న మరుక్షణంలో యుద్ధవిరమణ

లండన్, జులై 26: 'అమెరికా కనక బేషరతుగా లొంగిపోవలసిందని కోరక, కొంచెం సామంచూపినట్లయితే జపాన్ సంధిచేసుకొంటుంది' అని టోకియో రేడియోలో అమెరికాను ఉద్దేశించి చెప్పారు.

'అమెరికా నిజంగా తాను ప్రచారం చేసే ధర్మపన్నాలన్నింటికీ ఆచారణలో పెట్టడానికి ఒడబడేటట్లయితే జపాన్ జాతి, అంటే సైనికులు వెంటనే ఇష్టపూర్వకంగా యుద్ధాన్ని నిలిపివేస్తారు' అని కూడా ఆ రేడియోలో చెప్పారు.

ఈ వార్తను న్యూయార్కులో విన్నారు.

అమెరికా ఓటమి

లేబర్ అభ్యర్థి అఖండ విజయం

బర్మింగ్‌హామ్: ఇండియా కార్యదర్శి అమెరీ ఓడిపోయినాడు. ఆయన అభ్యర్థి ప్రూమర్ గెల్చినాడు. ఇంతవరకు కన్సర్వేటివులు ఈ విధంగా అయిదుస్థానాలను కోల్పోయినారు.

లండన్, జులై 25: చర్చిల్, ఈడెను, అట్లీ నేడు ఇక్కడికి చేరారు. రాత్రి చర్చిల్ జార్జిరాజును సందర్శించి పోట్స్‌డామ్ సమావేశ చర్చలనుగురించి స్వయంగా నివేదించాడు. రాజు ప్రధానికి తన ఆభ్యంతర గృహంలో దర్శన మిచ్చాడు. ప్రధాని అక్కడ కొంతసేపున్నాడు.

అనంతపుర కాంగ్రెస్ భవనం

ప్రభుత్వచర్యకు ప్రజలలో అలజడి

అసమ్మతి సూచకంగా సభలు ఊరేగింపు

అనంతపురము, జులై 25: క్రొత్తగా కట్టించిన గృహప్రవేశోత్సవము చేయనున్న అనంతపుర కాంగ్రెసుభవనమును జిల్లా కలెక్టరు ప్రభుత్వంతరఫున స్వాధీనపరచుకొని అందులో పోలీసుస్టేషన్ ఏర్పాటు చేయడము ఇక్కడ ప్రజలలో చాలా ఆందోళనకు ఉద్రేకమునకు కారణమైనది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సంయుక్తకార్యదర్శి, ప్రకృత ఎసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ప్రజలు ఎవరూ తొందరపడవద్దని నెమ్మదిగా ఉండవలసిందని విజ్ఞాపన చేశారు.

జిల్లాకాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షులు కట్లూరు సుబ్బరావుగారు కాంగ్రెసుభవనం "స్వరాజ్యదేవళ" మని యిలా ప్రకటన చేస్తున్నారు. ఇప్పటి ప్రశాంతపరిస్థితిలో స్వాధీనపరచుకొని పోలీసుస్టేషన్ ఏర్పాటుచేయడము తగనిపని, రెచ్చగొట్టేదిగా ఉన్నది. సర్కారువారు కలగజేసికొని ఆదేశం తిరిగి కాంగ్రెస్‌వారి పరం చేయవలెను.

ఈ విషయంలో ప్రజల అసమ్మతి తెలిపే నిమిత్తము నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతన మొన్న సాయంత్రం పెద్ద బహిరంగసభ బ్యాంపు మైదానంలో జరిగినది. సర్కారువారి చర్య సాధారణంగా విరసహేతువై ప్రజలు బాహుళ్యంగవచ్చినారు. మంచిపోయి క్షమించండని స్వైస్రాయి అనునయంగా మాట్లాడిన యీ సమయంలో జిల్లాకలెక్టరు కాంగ్రెసు భవనం స్వాధీనపరచుకొని ప్రజలమనస్సు నొప్పించినారని కట్లూరి సుబ్బరావుగారు ఉపన్యసించినారు. సకాలంలో మద్రాసు ప్రభుత్వంవారు మేల్కొని సదరు భవనం కాంగ్రెస్‌వారికి ఇప్పించవలెనన్నారు. కె. యస్. రాఘవాచార్యులుగారును పప్పూరు రామాచార్యులుగారును తాము పోయి కలెక్టరుతో మాట్లాడివచ్చిన వృత్తాంతము సభవారికి తెలియజేశారు.

దేశరక్షణ శాసనం ఎలా ప్రజలకు ఉపకారం చేయక విరుద్ధంగా ఉండేది ఇందువల్ల తెలుస్తున్నదని సభాధ్యక్షుడువక్కాణించాడు.

తాలూకా పోలీసుస్టేషను పెట్టడానికని దేశరక్షా శాసనం ప్రయోగించి జిల్లా కలెక్టరు ఇంకా నిర్మాణం పూర్తికాని కాంగ్రెస్ భవనమును స్వాధీనపరచుకొన్నందుకు గర్హిస్తూ జిల్లా ప్రజలు ప్రశాంతముగా ఆందోళనచేసి భవనమును తిరిగిపొందవలెననిసభవారుతీర్మానించారు.

ప్రజలలో కలిగిన ఆందోళన మొన్నటి సభలో ఖండన తీర్మానం చేయుటతో ఆగలేదు. కాంగ్రెసు భవనమును ఇచ్చివేయాలి అనే నినాదాలతో విద్యార్థులు నిన్న పెద్ద ఊరేగింపుచేసి బ్యాంకుమైదానంలో మరొక సభచేశారు. డి. అశ్వత్థప్పగారి అధ్యక్షతన పలువురు విద్యార్థులు అధికార్ల చర్యను నిరసించినారు. ఫినం కాంగ్రెసువారికి వాపసు కావలెనని తీర్మానించినారు. కట్లూరు సుబ్బరావు, నీలం సంజీవరెడ్డి, పప్పూరు రామాచార్యులు, నల్లపెర్వు హనుమంతరావు మున్నగు కాంగ్రెసు నాయకులు అధికారుల వింత చర్యను విమర్శిస్తూ త్వరలోనే వివేకంగా భవనమును వాపసు చేయవలె నన్నారు.

సిమ్లాసభ వైఫల్యం

గాంధిజీ తన అభిప్రాయమును వెల్లడింప తలంచుటలేదు

వార్ధా, జూలై 24: సిమ్లాలోను సిమ్లాకు పోవునప్పుడు త్రోవలోను గాంధీజీకి హరిజనధిని నిమిత్తమై రూ 11,525 లు వసూలైనాయి. ఎవరికైనా కాగితం మీద ఆయన చేవ్రాలు చేసినందుకు అయిదేసి రూపాయల చొప్పున పుచ్చుకొంటాడు ఈవిధంగా వసూలైన మొత్తములుకూడా పై జెప్పిన జరిశీలో చేరియున్నవి. మహాత్ముని భగవత్సమానుడుగా భావించి పూజించుటలో సిమ్లాప్రజలు ప్రసిద్ధివహించారు సోదరభావంకూడా వారిలో ఎక్కువ మహమ్మదీయ బాలికలే పై జెప్పిన రీతిగా అయిదేసి రూపాయలను అత్యధికంగా వసూలు యిచ్చారు.

వేవెలు - అజాదు ఉత్తర ప్రత్యుత్తరాలు

వేవెలుకు అజాదుకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను కాంగ్రెసువారు ఇంకా వెల్లడించలేదు. ఆ జాబులను వేవెలుగారే ప్రకటించుకోవలెనని కాంగ్రెసు నాయకులు అనుచున్నారు.

జిన్నాగారికి వేవెలుకు మధ్యజరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను జిన్నాగారే ప్రకటించారు. ఈ ప్రకటనవల్ల తమ అభిప్రాయ ధోరణి చాలా స్వష్టమైనదని లోకానికి వెల్లడింపగల్గితినని జిన్నాగారు భావించారు. అట్టి ప్రకటనవల్ల కొంత సుగుణం ఉన్నదన్నారు. ఆజాదుగారికి వేవెలుకు మధ్యజరిగిన ఉత్తరాలుకూడా ప్రకటించినట్లయితే ముస్లింలీగుయొక్క ధోరణిని మరింత సమర్థించుటకున్నూ ముస్లింలీగును మరింత ప్రబోధించుటకున్నూ అవకాశముండునని జిన్నాగారు భావిస్తున్నారు. ఆజాదు వేవెలు జాబులను ప్రకటిస్తే జిన్నాగారికి అవి ఏవిధంగా ఉపకరిస్తాయో భగవంతునికే తెలియాలి. సిమ్లాసభను గూర్చి గాంధీజీ ఒక ప్రకటన చేస్తాడని కూడా జిన్నాగారు ఆశిస్తున్నారు. కాని గాంధీజీ అటువంటి ప్రకటన ఫీమిన్నీ చేయదలంచుకోలేదు.

1942 సం॥ ఆగస్టు అల్లరులకు ఉరిశిక్ష విధింపబడినవారు

1942 సం॥ ఆగస్టు మాసంలో జరిగిన అల్లరుల సందర్భంలో ఉరిశిక్షలు విధింపబడినవారు ఉన్నారు. అట్టి వారిని ఉరితీయబడకుండా నిలిపియుంచబడిరి. ఇప్పుడు అట్టివారి ఉరిశిక్షలను తొలగించి తక్కువ శిక్షలు విధింపబడును. ఈ విషయమై త్వరలోనే ప్రభుత్వము హామీ ప్రకటనచేస్తారు.

వేవెల్‌కు గాంధిజీ లేఖ

ఉరిశిక్షల అమలు జరుపవలదని విజ్ఞప్తి

లక్నో, జులై 25: ఆగస్టు అల్లరుల సందర్భములో ఉరిశిక్షలు విధింపబడినవారి విషయమై గాంధిజీ లార్డ్ వేవెల్‌కు ఒక లేఖ వ్రాసినట్లు రూఢిగా తెలుస్తూ ఉన్నది. ఈ ఉరిశిక్షలను అమలుజరుపుట ఆపుచేయ వలసిందని గాంధిజీ ఈ లేఖలో వైస్రాయిని కోరియుండెననికూడా తెలియుచున్నది.

శ్రీ టంగుటూరు ప్రకాశంగారు

ఆచార్య అగర్వాలాగారితో చర్చ

వార్ధా, జులై 25: మాజీ మద్రాసు మంత్రి శ్రీ టి. ప్రకాశంగారును, మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ విశ్వనాథం గారును ప్రొ॥ కృపాలానీగారితో కలిసి మగన్‌వాడీ యందలి అ. భా. గ్రామ పరిశ్రమల సంఘ కేంద్రస్థానమును దర్శించిరి. ఈ సంస్థను పునర్నిర్మించుటకు తామవలంబించుచుండిన కార్యక్రమమును శ్రీ కృపాలానీగారు వారికి వివరించి చెప్పిరి. తరువాత ఆంధ్రనాయకులు ఉభయులు ఆచార్య అగర్వాలాగారిని కలిసికొని గాంధేయ ఆర్థిక ప్రణాళికను గూర్చియు భవిష్యత్ భారత రాజ్యాంగము విషయమై మహాత్ముని భావములను గూర్చియు చర్చించిరి. హిందూస్థానీ తాలిమీసంఘ ప్రాథమిక విద్యాబోధన పాఠశాలనుగూడ శ్రీ ప్రకాశంగారు దర్శించిరి.

శ్రీ ప్రకాశంగారు నేడు బొంబాయికి బయలుదేరి వెళ్లుదున్నారు.

అ. ప్రె.

బెంగాల్‌లో మంత్రివర్గం ఏర్పాటు

కాంగ్రెస్ వైఖరినిగురించి కృపలానీ ప్రకటన

అలహాబాద్, జులై 25: సిమ్లా సమావేశ సందర్భంలో కాంగ్రెస్ - లీగ్ ఒడంబడికపై "ప్రతిష్ఠ" అడ్డుతగిలిందన్న పత్రికావార్తను గురించి అభిప్రాయమడగా కాంగ్రెస్ కార్యదర్శి కృపలానీగారు యునైటెడ్ ప్రెస్ విలేఖరికి ఇలా చెప్పినారు.

"కాంగ్రెసుకు సంబంధించినంతవరకు ఆ వార్త నిజంకాదు. అన్నిపార్టీల సహకారాన్ని పొందాలనే కాంగ్రెస్ ప్రయత్నం చేసింది, అలాంటి సందర్భంలో లీగ్‌తో రాజీరావడానికి కాంగ్రెస్‌కు ప్రతిష్ఠ అడ్డువచ్చిందనడానికి ఆధారం ఏమీలేదు. అది వాస్తవంకాదు.

"లీగ్ సహకారమును పొందడానికి కాంగ్రెస్ చేయతగినదంతా చేసింది. పత్రికల్లో పేలువడినట్లు ప్రతిష్ఠఅనే దేఅడ్డు వచ్చిఉంటే అప్రతిష్ఠ లీగ్ నాయకునిదే' కొందరు లీగ్ సభ్యుల ప్రోత్సాహంమీద' కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులలో ఒకరు జిన్నాగారిని టెలిఫోన్‌లో పిలచినారు. జిన్నాగారా పిలుపుకు అంత సరసంగా ఉన్నట్లు కన్పించలేదు."

"సంగదేశీయుల గుర్తింపు తొలగించడానికి మంత్రివర్గం ఉపకరిస్తుందనుకుంటే కాంగ్రెస్ కార్యవర్గం అడ్డు తగలదు."

తలకట్టు

భాగ్యములలో కెల్ల భాగ్యమను మీ మెత్తని తలవెండ్రుకలను కేశవర్ధిని నుపయోగించి మీ ముఖ్యాలంకారముగా చేసికొనవచ్చును.
గడ్డము, మీసాలు మొదలగు ముఖ నిర్మాణము మార్చుకోలేరు గాని కేశకలాపమును మాత్రము, అజంతా చిత్తరువు లట్లుయథేచ్ఛగాచిత్రించుకొనవచ్చును.
ప్రతి నిత్యమునూ మీ అలంకరణమునందు, కేశవర్ధిని మీ కేశముల నలంకరించుటతో నారంభించుచు మీ శృంగారమునకు దోహద మొసంగనిండు. లేజవ్వనమును మోహనమునను మీ కేశబంధమును కేశవర్ధిని బలము నిచ్చి పెంచును.
కేశవర్ధిని
నేడే మీ కురులకు కేశవర్ధిని వాడుడు. కురులను అందముగా పెంచి బలపర్చును.
కేశవర్ధిని అ. 12, కేశవర్ధిని షాంపూ అ. 12, కేశవర్ధిని క్రీమ్ రు. 1.
ప్యాకింగు పోస్టేజి అధికము. వర్తకులందరివద్దను దొరకును లేక
సౌత్ యిండియా కెమికల్స్,
158, తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్. యస్. పురము - కోయంబత్తూరు.

కావలెను

ఆకివీడులో మా దిన, వార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతతో అమ్ముటకై న్యూస్ వెండరు కావలయును.

వివరములకు:- మేనేజరు.

ఆంధ్రపత్రిక కార్యాలయము పోస్టుబాక్సు 212, మదరాసు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ బ॥ ద్వితీయ

1945 సం॥ జూలై 27 శుక్రవారం

శు॥ ద్వి ఉ 6-45 తదియ తె 5-17 భ ప 11-1 వర్జ్యం సా 5-59 మొ 7-52 కు.

బ॥ చవితి జూలై 28 శనివారం

శ॥ చ॥ రా 3-18 శత ప 10-10 వర్జ్యం సా 4-16 మొ 5-47 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ బ॥ ద్వితీయ శుక్రవారము

పాట్స్‌డామ్ సమాలోచనలు

ఇప్పటికి పదిరోజులుగా బ్రిటన్, రష్యా, అమెరికా అధిపతులు మంత్రసములు జరుపుచున్నారు. వారు చర్చించిన విషయములు గాని, గావించిన నిర్ణయములు గాని, అధికారరీత్యా బహిరంగము కాలేదు. సమావేశస్థలము, నాయకుల ఆగమనము, ఇత్యాది విషయములను మినహాయించి తే లోగడ టెహరాన్‌లో నూ యాల్టాలోనూ జరిగిన నాయకత్రయ సమావేశములకు సంబంధించిన వార్తల విడుదలకూ నేటి పాట్స్‌డామ్ సమాలోచనల వార్తల విడుదల పద్ధతికీ ఎలాంటి వ్యత్యాసమూ కన్పించదు. ఈ గోప్య పద్ధతి బ్రిటన్, అమెరికాలలో తీవ్ర విమర్శకు గురిఅయినది. క్రమముగా, ఈ పరిస్థితికి చర్చిలు, స్టాలిన్‌ల వైఖరే కారణమని వెల్లడి అయినది.

టెహరాను, యాల్టా సమావేశముల సందర్భమున అనుసరించిన గోప్య పద్ధతికి ఇప్పుడు ఎలాంటి అవసరమూ లేదు. ఒక్క ప్రాచ్యరంగమునకు సంబంధించిన సైనిక విషయములను మినహాయించితే రహస్యముగా చర్చింపవలసిన అంశములు ఏమీ లేవు. జర్మనీ భవిష్యత్తు విషయమునుగాని, యూరప్ రాజ్యముల సరిహద్దు నిర్ణయములకు సంబంధించిన విషయములనుగాని, నష్టపరిహార విధింపు, పంపకములకు సంబంధించిన విషయములను గాని, రహస్యముగా చర్చింపవలసిన అగత్యము లేనేలేదు.

సమాలోచనలకు సంబంధించి వెలువడిన అధికార ప్రకటనల మూలమున ప్రధానాంశము లేవియు తెలియరాకున్నను, ప్రాచ్యయుద్ధము, జపాన్‌కు సూచింపదగు లొంగుబాటు షరతులు, మొదలైన విషయములు చర్చకు వచ్చినట్లునూ, ప్రాచ్యయుద్ధములో రష్యా వహించనున్న బాధ్యత విషయమై నిర్ణయములు జరిగినట్లునూ స్పష్టమగుచున్నది. అమెరికా "ఆర్మీ అండ్ నేవీ జర్నల్" పత్రిక ప్రకటనవల్ల అధ్యక్షులు ట్రూమన్ "లాంగు బాటు షరతు"లను వాట్స్‌డామ్ సమావేశములో చర్చించుటకు తీసుకొని వచ్చినట్లు తెలియుచున్నది. దాదాపు మూడు మాసములుగ జపాన్ సంధి సూచనలకు సంబంధించిన వదంతులు ప్రచారమవుతూ ఉన్నవి. జపాన్ పారిశ్రామికులు రష్యా అధికారులకు తమ సూచనల వివరములను అందచేసినట్లున్నూ వదంతులు ప్రబలినవి. వీటన్నింటి వలన ప్రాచ్యయుద్ధ విషయము నాయకత్రయ చర్చలలో ప్రముఖ స్థానమును ఆక్రమించినదనుటకు సందేహములేదు. ఇందుకు అనుగుణముగా రష్యా తన ప్రాచ్య వైమానిక కేంద్రములను బ్రిటన్ అమెరికా వైమానిక దళముల ఉపయోగమునకు ఇచ్చివేయ సంగీకరించినట్లు నిన్నటివార్తలు తెలుపుచున్నవి. అసలు రష్యాయుద్ధంలోకి దిక్కుపూర్వమే ప్రాచ్యయుద్ధం ముగిసి పోవచ్చునని ఆశించుటకు టోకియో రేడియో గురువారం గావించిన సూచనలు ఆధార మొసగుచున్నవి.

ప్రాచ్యయుద్ధములో రష్యా ప్రముఖపాత్ర వహించునా? అన్న ప్రశ్నకు ప్రస్తుతము సంతృప్తికరమైన సమాధానము లభింపదు. సైబీరియా సరిహద్దుకు సంబంధించిన సమస్యలు రష్యాకు అనుకూలముగా శాంతిపద్ధతినే పరిష్కారము కాగలవు. చైనా గృహచ్ఛిద్రముల సర్దుకోలేనంత కాలము, మాస్కోతో విరోధముగానుండజాలదు. సింకియాంగ్‌లో తిరుగుబాటు, సియాన్ ప్రాంతంలో యెనాన్ చుంకింగ్ సేనల సంఘర్షణలు రష్యాకు, చైనాతో జరపురాయబారములందు అధికప్రయోజనములను పొందుటకు పకరించుననుటకు సందేహములేదు. కనుక ప్రత్యక్షముగ రష్యా ప్రాచ్యయుద్ధమున దిగవలసిన అవసరమే లేదు.

శాంతి సమరములు అవిభాజ్యమను సూత్రమును ప్రచారము చేసిన రష్యా, ప్రాచ్యయుద్ధం విషయమై అనుసరించుతూ ఉన్న ధోరణి విపరీతముగా కన్పింపవచ్చును. వీటన్నింటికీ కారణము, అగ్రరాజ్యములలో పరస్పర విశ్వాసములే కుండుటయె.

ప్రపంచమున శాంతి సుస్థిరముగ నెలకొలవలెనన్న రహస్యమంత్రాంగము పోవలెను. అగ్రరాజ్యములు తమ అధిపత్యమును వదలుకోవలెను. చిన్న పెద్ద తారతమ్యములు ఉండరాదు. ఫ్రాన్స్, చైనా, బ్రిటన్, అమెరికా, రష్యాలు అగ్రరాజ్య పంచకముగా ఎంచబడియు ప్రధాన సమావేశములందు చైనా, ఫ్రాన్స్‌లకు స్థానము లేకుండుట ఎప్పటి కప్పుడు వింతగా కన్పించుచున్నది.

పైకి ఎవరు ఎన్నినీతులు చెప్పినప్పటికిని, అగ్రరాజ్యములు తమ స్వప్రయోజన కాంక్షను, స్వలాభాపేక్షను విసర్జించ లేదని శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశము రుజువు చేసినది. గత సంగ్రామానంతర మున్నూ రాజ్యాంగ తంత్రము ఇదే విధముగా నడచినది. అగ్రరాజ్యములవారే ఒకరికి తెలియక మరొకరు, ఇతర రాజ్యములతో రహస్య ఒడంబడికలను చేసుకొనినారు. ఫలితములను నేటికిసీ ప్రపంచ ప్రజలు అనుభవించుచున్నారు. యాల్టాలో ఏర్పడిన రహస్య ఒడంబడికలు జరిగి ఉండవలెనని ఫ్రాన్స్ ఈనాడుకూడ అనుమానించుచునేఉన్నది. పాట్స్‌డామ్ సమాలోచనలు ఇట్టి అపోహలకు, అనుమానాలకు మరింత అవకాశము నిచ్చుచున్నవి.

దేశాంగ విషయములందువలెనే, దేశాంతర వ్యవహారములందును నియంతృత్వ విధానము రద్దుకావలెను. ఈ తెరవెనుక నాటకములశకము పాట్స్‌డామ్‌తో అయినను ఆఖరవుతుందని భావించుచున్నాము. తమ మూడు రాజ్యములకు సంబంధించిన వ్యవహారములను చర్చించుకొన అవ్వగులేగాని, యావత్ప్రపంచ సమస్యను, ఆమూడేశీయుల ప్రమేయములేక చర్చించుటకు ఈ రాజ్యముల వారు ఎంత పెద్దవారైనను అవ్వగులు కావు.

'కమ్యూనిస్టులదౌర్జన్యం రుజువుచేసేపని నాదికాదు'

వారినిచూచి ఉలికిపడనక్కరలేదని ఆంధ్రకేసరివాక్కు

'ఇకనన్నుకొట్టికదా వారు ముందుకు పోవలసినది'

ఖమ్మం మెట్టునుంచి ఒక విలేఖరి యిలా వ్రాస్తున్నాడు:

జులై 23 రాత్రి ఎక్స్‌ప్రెస్‌లో ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారు వర్తా పోతూఉండగా ఖమ్మంమెట్టు ప్రజలు చాలమంది రైలుస్టేషన్‌లో పంతులుగారి దర్శనం చేశారు. జాతీయపక్ష ఖమ్మం సమితివారు ఖద్దరునూలు దండలు, పూలమాలలు, సన్మానపత్రము, నూట పదార్లు యిచ్చి సత్కరించారు. స్టేషనుసమావేశంలో కాంగ్రెసుకు అపూర్వ జయం కలిగిందని పంతులుగారు చెప్పారు. అ. కాశేశ్వరరావు గారితో కలిసి హైదరాబాదు సంస్థానంలో ఒకసారి పర్యటనం చేస్తామన్నారు.

డోర్నకల్ జంక్షన్‌లో అన్నిపక్షాల వారు ప్రజలు ఖమ్మంలో లాగానే జయశబ్దాలతో పంతులుగారికి స్వాగతమిచ్చారు. ఈమధ్య సర్కారుకన్న మన వారే కొందరు అల్పబుద్ధులై దేశానికి ఎక్కువ ద్రోహంచేశారని పంతులుగారు ప్రసంగవశాన చెప్పారు. ఇక్కడ జాగీరుల్లో రైతుకు భంచరాయి భూమిలేదని ఒకరనగా సంస్థానాలలో రైతుకు చాలా చిక్కులున్నవనీ మద్రాసులో జమీందారీ బిల్లు తయారుచేసినదనైనం తెలిపారు.

మరొక మాటకు బదులుచెబుతూ కమ్యూనిస్టులు చాలా దౌర్జన్యం చేస్తున్నారని రిపోర్టులు వస్తున్నవి, వాళ్లనుచూచి ఉలికిపడవలసిన పనిలేదన్నారు. మీరు సాక్ష్యం ఇప్పించగలరా అని కమ్యునిస్టు ఒకడు ప్రశ్న వేయగా చెబ్బలుతిని మద్రాస్ జనరల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న కొందరిని స్వయంగా చూచానని తెలుపుతూ ప్రకాశంగారు 'రుజువుచేయవలసినపని నాదికాదు'న్నారు. కొట్టాటలువస్తే నన్నుకొట్టిగదా వారు ముందుకుపోవలసింది అంటూ కమ్యునిస్టు పార్టీవారు తమ్ము విమర్శిస్తూ వ్రాసినది తమకే అనుకూలంగాఉండి ప్రచారానికి పత్రికలేని లోటును తీర్చిందన్నారు. జయజయ నినాదాల ఘోషలో రైలుకదలిపోయింది.

గుంటూరు

రివిన్యూబోర్డు మెంబరు ఏ. యఫ్. డిక్సన్ గారు 22 న గుంటూరు వచ్చినపుడు గుంటూరు వాణిజ్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పటూరి వెంకటసుబ్బారావుగారలు వర్తకుల తరపున వారికష్టాలు వివరిస్తూ మహజరు ఇచ్చుకున్నారు. జిల్లా బియ్యం వర్తకుల బిల్‌మక్తా సంఘం తరపున తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠి గారు డిక్సన్ గారిని దర్శించి బియ్యపు వర్తకుల బాధలు విన్నవించారు. డిక్సన్ గారు సావధానంగా ఆలకించి యోచిస్తామన్నారు. సాయంత్రం వాణిజ్యమండలివారు డిక్సన్ గారికి అల్పవిందు చేశారు.

కర్నూలు

కర్నూలు జెంచికోర్టు అధ్యక్షులు పి. వెంకటరమణరావుగారిని జిల్లాకలెక్టరు 17న పదవినుంచి తొలగించాడు. వారిపై లోపులు చేసిన నేరారోపణల విచారణకు సర్వవసానముగా ఇట్లు తొలగించడమైనదని తెలుస్తున్నది.

స్థిరమైన కట్టడములు లేని సినిమాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వవద్దని సర్కారువారు చేసిన ఉత్తర్వును బట్టి మ్యూనిసిపలు కౌన్సిలువారు కర్నూలులోని రెండు టూరింగు సినిమాలకు విద్యుచ్ఛక్తి ఆపివేసినారు. ఈ రెండు సినిమాలును ఇక్కడనే ఖాయముగా ఉంటూ సంవత్సరాలుగా విద్యుచ్ఛక్తి సరఫరా పొందుతూ వచ్చినవి.

రేలంగి

తణుకు తాలూకా కాంగ్రెసు సమితి సార్వ సమావేశము తంగిరాల కృష్ణానందతీర్థులవారి అధ్యక్షతన జరిగినది. ముదిగంటి జగన్నాథశాస్త్రి, నడింపల్లి తిరుపతిరాజు, మాగంటి బాపినీడు మున్నగువారు సభకు వచ్చారు. కాంగ్రెసును బలపరచ నిశ్చయించారు.

విశాఖజిల్లా కార్మిక మహాసభ

డాక్టరుపి. గురుమూర్తిగారు ప్రారంభించినారు

విశాఖపట్నం, జూలై 23: విశాఖజిల్లా ప్రథమ కార్మిక మహాసభ నిన్న సాయంత్రం మునిసిపల్ కాలనీలో మద్రాస్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి పి బాలచంద్రన్ గారి అధ్యక్షతన జరిగినది.

ఆంధ్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు కార్యదర్శి పిల్లలమర్రి వేంకటేశ్వర్లుగారు పతాక ప్రతిష్ఠచేశారు.

ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ ఆంధ్రశాఖాధ్యక్షులు డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు మహాసభను ఉపక్రమించారు.

సభకు అన్నియూ నియన్ల ప్రతినిధులును సుమారు 6 వేల మంది ప్రజలు వచ్చారు. సభాస్థలికి జోషీనగరమను పేరు పెట్టి కరుణాకరం సుబ్బరావు, కే. యస్. సుస్త, బుచ్చి సుందరరావు అను పేర్లతో మూడు ద్వారములు ఏర్పరచారు. వేదికకు వెనుకకు తట్టున ట్రేడ్ యూనియన్ పతాకానికి పక్క పక్కనే కాంగ్రెస్ జెండాలును, బానిసోబాటు ముస్లీలీగు పతాకమున్నూ పెట్టినారు. మధ్యస్థంగా భారత కార్మికుని చిత్రం ఉంచినారు. ఉచిత వైద్యశాఖ ఒకటి, పుస్తకాలరుకాణం ఒకటి పెట్టారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులును, శ్రీ ప్రకాశంగారును, సభాధ్యక్షతవహించవలసినవి. చక్కరయ్య చెట్టిగారును మరికొందరును సభ జయంగా జరుగవలెనని కోరుతూ సందేశములు పంపినారు.

డాక్టరు యం. వి. కృష్ణరావు, చంద్రరాజేశ్వరరావు, దేవులపల్లి గణపతిరావు ఉపన్యసించారు. కష్టజీవి అనే బుర్రకథ ఏ. గోదావరి వైజ్ఞానిక దళంవారు రాత్రి చెప్పారు.

కార్మిక ప్రమేయం గల తీర్మానాలు అనేకము చేసినారు. ఈ జిల్లావారగు శ్రీ కరుణాకరం సుబ్బరావు, కే. యస్. సుస్తగార్ల మృతికి సానుభూతి తెలిపారు. కార్మికులకు కనీసజీతం రు 30 లున్ను, కరవుభత్యం సర్కారు నిర్ణయం ప్రకారం రు 40 లున్ను ఇవ్వవలెను. ఒకేపని చేసే ఆడ మగ కార్మికులకు జీతాలు సమానంగా యివ్వవలెను. కార్మికులు పనిచేసే చోట్ల యింట్లు కట్టించి యివ్వవలెను. తగిన వైద్యసహాయం వారికి ఏర్పర్చవలెను. అవార్డర్ స్కీము ప్రకారం ఆరోగ్య భీమా, భద్రజీవిక మొదలైన వన్నీ కలిగించవలెను అని కార్మికుల సర్వసామాన్య విషయాలు గురించి తీర్మానించినారు. స్థానికంగా మద్రాస్ ప్రభుత్వంవారు అవలంబిస్తున్న పద్ధతులను నిరసించారు. పోటీ సంఘాల ఏర్పాటును గర్హించారు. చిట్టివలస, సింధియా, షిప్‌యార్డు యాజమానుల చర్యలను ఖండించారు. అనకాపల్లి అగ్రికల్చరల్ ఫారంలో కార్మికులకు పనిన అక్రమపు జరిమానాలు రద్దుచేయవలెననిన్నీ, హార్బరు పోర్టు కార్మికుల జీతాలు హెచ్చించవలెననిన్నీ కోరినారు. సంపాల సుగర్స్ అండు రిఫైనరీ వర్కర్సు యూనియను, అనకాపల్లి ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియను వారల కోరికల విషయమై యజమానులకు తగా దా కలిగినపుడు వెంటనంటనే ఎడుజ్యుడికేషను, కన్సిలియేషన్ జరిపించవలెనని ప్రభుత్వంవారిని కోరినారు.

ఆహ్వానసంఘ్యక్షులు యం. వి. భద్రంగారును, ఉపాధ్యక్షులు యం. వీరాస్వామిగారును సభాధ్యక్ష ప్రారంభిక ప్రభృతులకును, సభవారికిని ధన్యవాదములు చెప్పినారు.

భారతదేశ ప్రాధాన్యము

వాషింగ్టన్, జూలై 24: ఒక అమెరికా వాణిజ్య శాఖోద్యోగి ఇలా వ్రాస్తున్నాడు: "ఇండియాలో కావలసినంత మూలధనమున్నది. కాని యంత్రాలు, యంత్ర వైద్యాయ తక్కువ. ప్రపంచంలోని ప్రధాన పారిశ్రామిక దేశాలలో పిందుదేశంకూడా ఒకటి కాగలదని చాలా సూచనలు కనిపిస్తున్నాయి. బాంబే ప్లాను ప్రపంచదృష్టిని బాగా ఆకర్షించినది."

గఫూర్‌ఖాన్ అరెస్టు

(1-వ పేజీ తరువాయి)

గారు పంజాబుప్రధానియగు మాలికుఖిజరు హాయతుఖాన్ టివానాగారికి యీ క్రింది రీతిగా తంతివార్తను పంపిరి:

జిల్లామేజస్ట్రేటు అనుమతి లేకుండా అట్టాకుజిల్లాలోనికి అబ్దుల్ గఫూరుఖాను గారు ప్రవేశింపరాదని అట్టాకుజిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు జారీచేయడం చాలా అక్రమం. ఇట్టి ఉత్తరువు, మౌలికంగా ప్రజలకు రెచ్చగొట్టుట యగును. పంజాబు రాష్ట్రప్రభుత్వం యీరీతిగా ఆయనను రాకుండా నిషేధించి అరెస్టుచేయడం పంజాబురాష్ట్రానికే సిగ్గుచేట.

గఫూరుఖానుగారి అరెస్టు వివరాలు

సరిహద్దురాష్ట్రములోనుంచి పంజాబు రాష్ట్రములోనికి అబ్దుల్ గఫూరుఖానుగారు వచ్చుచుండగా అట్టాకు వంతెనవద్ద వారు పంజాబు పోలీసులచే అరెస్టుచేయబడిరి. పంజాబులోని హజారాజిల్లాలో పర్యటనం చేయు నిమిత్తమై వచ్చుచుండగా అరెస్టు చేయబడిరి. గఫూరుఖానుగారివెంట వచ్చిన అమీరుమొహమ్మదుఖానుగారును అలీసల్‌ఖానుగారును సాయంత్రం 6 గంటలకు తిరిగి పెషావరుకు వెళ్లిరి. అట్టాకువంతెన దాటి సరిహద్దురాష్ట్రములోనుంచి పంజాబు రాష్ట్రంలోనికి ప్రవేశించవచ్చెడి పంజాబు రాష్ట్రంలో చేరినటువంటి ఆ వంతెన భాగంలోనికి వచ్చినతర్వాత గఫూరుఖానుగారు అరెస్టు చేయబడినరని మోటారుకారును నడిపించుచున్న అమీరు మొహమ్మదు ఖానుగారు చెప్పారు. ఒక పంజాబు పోలీసు ఆఫీసరు వెంటనే తన మోటారు కారులో ఎదురుగా వచ్చి అట్టాకు జిల్లా మేజస్ట్రేటుయొక్క నోటీసు కాగితమును గఫూరుఖానుగారికి చూపించాడు. ఆ నోటీసు అదివరకే గఫూరుఖానుగారికి చర్నాద్దాలోను, అట్టాకు వంతెనకు ఎనువను సరిహద్దు రాష్ట్రంలో ఉండగారు అందజేయబడి యుండెను. ఆ నోటీసును తాను అదివరకే చదివి చూచుకొని అట్టాకు జిల్లా మేజస్ట్రేటుకు ప్రత్యుత్తర మిచ్చియున్నానని గఫూరుఖానుగారు జవాబుచెప్పి కాలినడకను పంజాబురాష్ట్రములో ప్రవేశించారు. అంతట ఆ పోలీసు ఆఫీసరు ఆయనను సమీపంలో ఉన్న ఒక చెట్టు నీడకు తీసికొని వెళ్లారు. అక్కడనే ఆయనను చాలాసేపు ఉంచారు. తన్ను అరెస్టుచేసి యుండినట్లయితే లాకప్‌లోనికి తీసికొని పొండి అని పోలీసు కనిస్టేబిలుతో గఫూరుఖానుగారు అన్నారు. ఆయనను పోలీసువారు అరెస్టు చేయలేదని యు ఆయన తిరిగి పెషావరుకైనా పోవచ్చును లేదా సరాసరి అబ్బాటాబాదుకు అయినా పోవచ్చును అని ఆ కనిస్టేబిలు జవాబు చెప్పాడు.

గఫూరుఖానుగారిని ముందుకు పోనివ్వకుండా పోలీసువారు నిరోధించిరే గాని ఆయన విషయంలో ముందుజరుగవలసిన పని ఏమిటో జిల్లామేజస్ట్రేటు వద్దనుంచి ఉత్తరువుల కోసం పోలీసువారు ఇంకా యెదురుచూస్తున్నారు. గఫూరుఖానుగారు మాత్రం పెషావరుకు గాని అబ్బాటాబాదుకుగాని పోనన్నారు. రమ ప్రోగ్రాము ప్రకారంగా వారుకుపోయి అక్కడి తమ స్నేహితులను కలిసికోవలెనన్నారు.

గఫూర్‌ఖానుగారికి భోజనం కూడాలేదు

గఫూరుఖానుగారు ఉదయం టీకూడా లేకుండా పోయింది. రెడ్ షర్టు (ఎర్ర చొక్కా) వాలంటీర్లు జట్టు ఆకోరావు నుంచి అట్టాకు వంతెనవద్దకు బయలుదేరి వెళ్లింది. అక్కడ నేటి రాత్రి పెషావరు కాంగ్రెసు కమిటీ ఒక మీటింగును చేసింది.

నిషేధ ఉత్తరువు

పెషావరు, జులై 24: అటక్ జిల్లా మేజిస్ట్రేటు వ్రాతపూర్వకమగు అనుమతి ముందుగా పొందనిది అటక్ జిల్లాలోనికి ప్రవేశించరాదు, ఉపన్యాసములు గావింపరాదనిసదరుజిల్లా డిప్యుటీకమిషనరు ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానుగారికి జే. ర. నిబంధనల ననుసరించి నోటీసు జారీ చేసెను. అటక్ జిల్లా పంజాబులోనిది. ఈ జిల్లా యందలి వచ్చా ప్రాంతములో రెండు రోజులు గడుపగ గఫూర్ ఖానుగారు సంకల్పించి యుండిరి. నోటీసుకు సమాధానంగా ఖానుగారు అటక్ జిల్లా మేజిస్ట్రేటుకు ఈ క్రింది విధంగా వ్రాసిరని తెలియుచున్నది. "అటక్ జిల్లా మీదుగా హజారాజిల్లా వెళ్లదలచితిని. బహిరంగ సభలలో ఉపన్యసించు ఉద్దేశ్యము నాకు లేదు. ఆ ప్రాంతములో పాలమిత్రులను కొందరిని కలసికొన మద్దేశించి యుంటిని". అ. ప్రె.

సత్యవాడ

తంజావూరు జైలులో బందీగానుండి కాలధర్మం చెందిన శ్రీ ఇందుకూరి సుబ్బరాజుగారి స్మృత్యర్థముగ పడింపల్లి తిరుపతిరాజుగారి అధ్యక్షతన సత్యవాడలో పెద్ద సభ జరిగినది. మాగంటి బాపినీడు, చెరుకుపాడు నరసింహం, ముదిగంటి జగన్నాథశాస్త్రి ప్రభృతులు కీర్తిశేషుని జీవిత విశేషములను గురించి ఉపన్యసించారు.

బ్రిటిష్ పార్లమెంటు ఎన్నికలు

ఫలితములగురించి ఊహలు

లండన్, జులై 26: బ్రిటన్ ఎన్నికల ఫలితాలు నేడు తెలుస్తాయి. ఉదయం 9 గంటల నుంచీ 3 కోట్ల 30 లక్షల బ్రిటిష్‌ప్రజ ఫలితాలకోసం ఆత్రంతో ఎదురుచూస్తూంటారు. బ్రిట్లో చర్చిల్ నాయకత్వాన కన్సర్వేటివ్ ప్రభుత్వమే ఉంటుందో. కార్మికపక్షంవారు గెలిచి ప్రభుత్వం పూర్తిగా మారిపోతుందో కొద్దిగంటలలో తేలిపోతుంది.

అవధవంలేనివారూ, తలతోకా తెలియనివారూ రెప్ప "ఎవ్వరూ ఫలితాలవిషయమై ఊహాగానాలు చేయడంలేదు.

ఎన్నికల కార్యక్రమంనేడు ఈ విధంగా ఉంటుందనుకొంటున్నారు.

9 గంటలకు - ఓట్లు లెక్కపెట్టడం మొదలు పెడతారు.

10 గంటలకు (దాదాపు) దేశం నలుమూలలనుంచీ ప్రథమ ఫలితాలు వస్తాయి. మిట్టమధ్యాహ్నానికి-ఎన్నికల ధోరణి ఎట్లా ఉన్నదో సూచనగా తెలుస్తుంది.

2 గంటలకు - వచ్చే ప్రభుత్వం ఎటువంటిదో నిశ్చయమైపోతుంది.

4 గంటలకు - ఫలితాలు వచ్చేస్తాయి'

'ఇప్పుడెవరేం చెప్తారో?'

ఇప్పుడెవరూ ఏమీ చెప్పలేరని ఎన్నెస్టు టెలిన్ అన్నాడు. తనకు కనిపించిన అభ్యర్థులందరూ ఎవరికివారే తామే గెలుస్తామన్న ధైర్యంతో ఉన్నారనికూడా అతడన్నాడు. తాను నిలిచిన వాండ్స్‌వర్త్ నియోజక స్థానంలోకూడా పోటీ తీవ్రంగానే ఉన్నదన్నాడు.

లిబరల్ పక్షంవారికి ప్రభుత్వం ఏర్పరచడానికి తగినంతమంది అభ్యర్థులులేరు. కామన్స్‌లో మరిన్ని స్థానాలు లభించవచ్చునని మాత్రం వారు ఆశిస్తున్నారు.

ప్రధాని చర్చిల్ ఒక్కదుతిప్ప, తాత్కాలిక ప్రభుత్వంలోని ముఖ్యులందరూనూ, కార్మిక, లిబరల్ పక్షుల అభ్యర్థులున్నూ తమతమ నియోజక స్థానాలకువెళ్లి ఓట్లలెక్కను గమనిస్తున్నారు. చర్చిల్ నియోజక స్థానమైన వుడ్‌ఫోర్డులో చర్చిల్‌పతి ఓట్లలెక్కను గమనిస్తున్నది. పోటీగానిల్చిన ఆల్రెడి హాన్‌కాక్‌వల్ల చర్చిల్‌కు ఏమంత ప్రమాదం లేదంటున్నారు.

కొత్త ప్రధాని చర్చిల్‌ఐనా, అట్లీఐనా వెంటనే చేయవలసినపని ఒకటుంది. ఎన్నికలవల్ల పదవులుపోయిన మంత్రులకు స్థానాలు సమకూర్చడం. మంత్రివర్గంలోని ఇద్దరు చనిపోవడంవల్ల ఇప్పటికే రెండు ఖాళీలు ఉన్నాయి. ఏమైనా కొత్త ప్రభుత్వం, ప్రతికూలపక్షం కట్టుదిట్టంగా ఏర్పడడానికి కొన్ని మాసాలు పడుతుందంటున్నారు.

1600 మంది అభ్యర్థులు ఫలితాలకోసం ఎదురు చూస్తున్నారు. 620 కేంద్రాలలో ఓట్లను పరిశీలనం జరుగుతోంది. 18 వేల బాలుటు పెట్టెలలోని 2 కోట్లన్నర ఓట్లను లెక్కపెట్టేందుకు 9 వేల మందిని నియోగించారు. 620 నియోజక స్థానాలకు 640 మంది అభ్యర్థులు గెలవాలి. కొన్నిచోట్ల 2 స్థానాలుండడంవల్ల ఈ తేడా వచ్చింది.

టోరీలో, కార్మికపక్షంవారో ఎవరో ఒక పార్టీవారు 320 మంది వచ్చినట్లు తెలిసిందంటే ఎన్నికలఫలితం తేలిపోయిందన్న మాటే.

ఫలితాలు ఈ క్రిందివిధంగా ఉండవచ్చునని ఊహిస్తున్నారు. (1) అధికారం చేతిలో ఉంచుకొని ప్రభుత్వాన్ని నడపగలిగే విధంగా కన్సర్వేటివ్‌లు గెలవడం (2) అదేవిధంగా కార్మికపక్షంవారే గెలవడం. (3) కన్సర్వేటివ్‌లకే మెజారిటీ వచ్చినా పరిపాలన చేయడానికి లిబరల్ పక్షంవారిమీద ఆధారపడవలసి రావడం. (4) అదేవిధంగా కార్మికపక్షంవారు కూడా లిబరల్ పక్షంమీద ఆధారపడవలసి రావడం. (5) లిబరల్ పక్షంవారు ప్రభుత్వాన్ని తమ చిత్తమొచ్చినట్లు తిప్పగోగలిగిన పరిస్థితివల్ల ఏర్పడే ప్రతిష్టంభనం.

కన్సర్వేటివ్‌లూ, లిబరల్ పక్షంవారూ కలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పరచేందుకు ఆటంకం ఏమీలేదు కాని, కార్మికపక్షంవారు సంకీర్ణప్రభుత్వంలో చేరాలనుకొంటేమాత్రం కార్మికపక్ష సమావేశం జరిగి, మేనేలలో ప్లాన్‌పూల్‌లో చేసిన తీర్మానాన్ని రద్దుచేయవలసిఉంటుంది.

లాయడ్స్‌లోని ఇన్సూరెన్సు బజారులో ఫలితాలను గురించి ఊహాగానం మామూలు. ఈ ఎన్నికల విషయంలో ఆ బజారులో ఊహలు ఇట్లా ఉన్నాయి: కార్మికపక్షంవారు గెలిస్తే కన్సర్వేటివ్‌ల కంటే 4 రెట్లుంటారు. కన్సర్వేటివులు గెలిస్తే కార్మికపక్షంవారికంటే 150 మంది ఎక్కువుంటారు. అంతేకాక కార్మికపక్షానికంటే కన్సర్వేటివులు 6 రెట్లుంటారు. ఇతరపక్షాలన్నిటికంటేకూడా కన్సర్వేటివులు 150 మంది ఎక్కువుంటారు. అంతేకాక వారందరికంటే 4 రెట్లుంటారు.

'లో' వ్యంగ్య చిత్రం

ప్రఖ్యాత వ్యంగ్య చిత్రకారుడు డేవిడ్‌లో 'ఈవనింగ్ స్టాండర్డ్'లో ఒక వ్యంగ్య చిత్రం ప్రచురించాడు. జనరల్ ఫ్రాంకో, పోలెండు ఉద్యోగి ఒకడూ, ఒక ఫాస్విమీ

'యూరప్‌లో సోవియట్ ప్రతికూల యుద్ధం రావాలని కలలు కనేవారు' అనే నినాదంగల ఒక బావరు పుచ్చుకొని నడుస్తున్నట్లు, ఎన్నికల ఫలితాలను ప్రచురించే నిమిత్తం కాగితంకూడ దెడుతున్న ఒక బిల్లుపోస్టరు వారినిచూసి, 'ఎవరు గెల్చినా, మీరుమాత్రంగెలవరు అనిఅంటున్నట్లూ ఆ చిత్రంలో అతడు చిత్రించాడు.

దీన్నిబట్టి ఎన్నికల ఫలితా లెలా ఉంటాయో ఊహించవచ్చు.

రష్యా జోక్యం

(1-వ పేజీ తరువాయి)

రష్యా ఈవిధంగా పరోక్ష చర్యకు పూనుకోవడానికి కారణం, రష్యా జపాన్ల తటస్థ ఒడంబడిక ఉండడంవల్లనేనని, ఈ ఒడంబడిక వచ్చే ఏప్రిల్ 5 వ తేదీవరకూ అమలులో ఉంటుందనికూడా 'డెయిలీ టెలిగ్రాఫ్' విలేఖరి వ్రాశాడు.

చైనా రష్యా సంప్రతింపులు

ఇటీవల చైనా, రష్యాదేశాల ప్రతినిధులమధ్య జరిగిన సంప్రతింపులుకూడా రష్యా ఏదో కొత్త అడుగు వేయబోతున్నదనడానికి ఆస్కారంగా ఉన్నాయి. నాయకత్రయ సమావేశానంతరం చైనా ప్రధాని సూంగ్ మళ్ళీ మాస్కో వెడతాడు. సంప్రతింపులు తిరిగి ప్రారంభమాతాయి.

9 వ సమావేశం

చర్చిల్ వగైరా వెళ్లడానికి ముందు నాయకత్రయం 9 వ సారి సమావేశమైనారు.

ఈ 9 సమావేశాలలో జరిగిన నిర్ణయాలను విపులంగా వివరంగా వ్రాయవలసిన పని నాయకత్రయంతో పోట్స్‌డామ్ వెళ్లిన నిపుణులది. నాయకత్రయం చర్చించవలసిన అంశాలను సూచించే పనికూడా వీరిదే కనక వీరికిచేతినిండా పనిఉంటుంది.

నాయకత్రయ సమావేశం వివరాలను ఇంకాగోప్యంగా ఉంచుతున్నందుకు బ్రిటిషు పత్రికలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ఆసియాలో మిత్రరాజ్యాలకు జపాన్ నిరోధం లేకుండాచేసే విషయంలో పోట్స్‌డామ్ సమావేశంలో ఒక సమాధానం కుదిరింది అని బర్లిన్లో సోవియట్ల ఆధ్వర్యాన ప్రచురితమయే పత్రిక ఒకటి ప్రచురించింది.

పట్టణ వార్తలు

ఇపుడున్న సంఘాల ప్రతినిధుల కౌన్సిలు కమిటీ సభ్యులు 1945 సెప్టెంబరు 30 తేదీవరకు సభ్యులుగ నుండురని ప్రభుత్వం వారు ఉత్తరువుచేశారు.

పంచాయితీ బోర్డు.

గుంటూరు జిల్లాలో నిడుములూరు పంచాయతీబోర్డు అధ్యక్షునిగా ప్రభుత్వంవారు ఉద్యోగంనుండి తొలగించిరి.

పాండురంగ భజనమండలి

పార్కుటలవు కృష్ణప్ప మేస్త్రి వీధి నెం. 6. పాండురంగ భజనమందిరంలో ఆషాఢ ఏకాదశి ఉత్సవాల సందర్భమున రేపు సాయంత్రం 7 నుంచి 10 గంటల వరకు నాగస్వర కచ్చేరి, రాత్రి 10 గంటలకు పైబడి శ్రీ పి. యస్. గోపాలకృష్ణన్ పాటకచ్చేరి జరుగును.

కాలక్షేపం

29 తేదీ ఆదివారం సాయ

SUBBARAI PHARMACEUTICALS.

సుబ్బరాయ్ ఫర్మాక్యూటికల్సు

ప్రకటన

రామబాణములవంటి శాస్త్రీయ ఆయుర్వేదౌషధములకు 50 ఏండ్లపైగా ప్రసిద్ధి కెక్కిన

పి. సుబ్బరాయ్

సంస్థ. నవ్యభారతమున వైద్యసేవలో ఇతోధికముగా పాల్గొనవలసినదని స్నేహితులు మిక్కిలి ఒత్తిడి చేయుచుండుటచే నేడు పూర్తిగా నన్నుకమై వైద్యశాస్త్ర రీత్యా పటువైన ఆయుర్వేద ఔషధములను తయారు చేయుటలో ఆధునికపద్ధతుల ననుగమించుచున్నది. సంస్థయొక్క ఈ నూతన చైతన్యము

సుబ్బరాయ్ ఫర్మాక్యూటికల్సు

అని వ్యవహరింపబడును. ఈ సంస్థ ఔషధములనేకము అన్నివిధముల పరీక్షింపబడి ప్రజోపయోగమునకు తయారుగానున్నవి. ఇంకను కొన్ని తయారగుచున్నవి. ఈ ఔషధములు ప్రతి యొక్కటియు పరిశుద్ధమై, పటుతరమైనవి. శాస్త్రీయమైన ఆయుర్వేదమూలికలతో, శాస్త్ర ప్రవీణులసలహాతో శాస్త్రసిద్ధముగ తయారుచేయబడినవి.

కాల్సి-ఆరం:- తేలికగా జీర్ణమగు రీతిని తయారుచేయబడిన ఒక బంగారు కాల్సియం కాంపౌండు. నోటి ద్వారా సేవించునది. బలహీనస్థితికిని, క్షయారంభ స్థితికిని సిఫారసు చేయబడినది.

సెవిన్:- సి. విటమిను లోపమునకు.

జాస్టిన్ 2:- గొంతు నొప్పికి, నస్గు, జలుబు మొదలగువాటికి ప్రశస్తమైన బిళ్ళలు.

కాల్సియం యస్. పి. సముద్రపు పగడములనుంచి తయారు చేసిన కాల్సియం ఔషధము. కాల్సియం లోపము, అస్థిబలహీనత (రికెట్సు) క్షయ, బ్రాంకటిస్, బలహీనపరచు జబ్బులు మొదలగువాటికి.

కాల్సియం హెమో స్టటిక్:- రక్తపిత్త (హెమరేజి) స్థితికి.

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:— అప్పా అండ్ కో, ఎస్ప్లనేడు మద్రాసు.

ఫాక్టరీ, హెడ్డాఫీసు:

వెంకటేశ పెరుమాళ్ సన్నిదివీధి, తంజావూరు. దక్షిణ ఇండియా.

SUNSHINE

Glasine

సన్‌షైన్ గ్లాస్సీ

బిడ్డలను బలిష్టముగ చేయును

ఇండియా లో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జె. ఫార్డర్ అండ్ కో., లిమిటెడ్.
బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు 244

ప్రెసిడెంట్ అమ్లా హెయిర్ ఆయిల్

యెల్లప్పుడు వాడుడు.

ఇది శుద్ధమైన వనస్పతి నూనెలనుండి, విలువైన మూలికలతోను, యితర ద్రవ్యములతోను తయారుచేయబడిన సొగసైన టాయిలెట్ నూనె. మెదడుకు శరీరమునకు చల్లదనము కలిగించును.

ప్రతి చోట దొరకును.

స్టాకిస్టులు:

కృష్ణా అండ్ కంపెనీ,

కృష్ణా పుష్కరం ప్రదర్శనములో,
160 నెంబరు స్టాలు, బెజవాడ.

Manufactured by: RATHOD TRADING CO.

ఫొటోలు:
రాజవైద్య గూడూరి ఎయ్యన్నగారు

పంచబాణ సిందూరము

శరీరమున జీర్ణమైన కవామేహములను సుఖ రోగములను పోగొట్టును. సమస్త చర్మవ్యాధులను పోవడలను నిర్మూలించును.

బెజవాడ కృష్ణా పుష్కర ఇండస్ట్రియల్ ఎగ్జిబిషనులో మా స్టాలును దర్శించుడు.

శ్రీ మృత్యుంజయ ఫార్మసీ,
బెజవాడ.



ప్రసిద్ధిచెందిన చిష్టిడైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి వేలకొలది పనిచేయుచున్నవి.

సోల్ ఏజంట్లు:
కె. యల్. నరసింహారావు
అండ్ సన్సు,
ఇంజనీర్లు, బెజవాడ.

నాథ్ మురళీధర్ కో

S/OIL

గంటలలో వీర్యవృద్ధి గల్గించు దివ్యౌషధము

పేపులున్ పోడుచున్ వెజవాడ

అన్నిసైగలనుఅద్భుతముగతగ్గించును

(అన్నినుంటుపోషధములలో)

'స్వాతంత్ర్య వారోత్సవములు'

జరుపఢిల్లీ కాంగ్రెస్ వాదుల నిర్ణయము

న్యూఢిల్లీ, జూలై 23: ఆగస్టు 9 తేదీ నుండి 'స్వాతంత్ర్య వారోత్సవము' జరుపఢిల్లీ కాంగ్రెసు సేవకుల సంఘంవారు నిశ్చయించిరి. ఆగస్టు 9 తేదీ ఉదయం వివిధ వార్డులలో ప్రభాతనగర సంకీర్తనలు, పతాకా వందనోత్సవములు జరుగును. ఆ దైనందిన సంబంధించిన భోగమును వదలివేసి 'క్విట్ ఇండియా' తీర్మానమును చదివెదరు. సాయంకాలము గాంధి మైదానములో నూలువడుకు ప్రదర్శనము జరుగును.

పంజాబులో జెయిలు విడుదలలు

సిమ్లా, జూలై 24: ముగ్గురు పంజాబు ఎసెంబ్లీ సభ్యులను, కాంగ్రెస్ ప్రముఖుడగు సర్దార్ గోపాలసింగ్ క్వామీగారిని 'కెర సాలనుండి విడుదలచేయుటకు పంజాబు ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీచేసిరి.

18 గురు పంజాబు ఎసెంబ్లీ సభ్యులపై గల నియమనిషేధములను (ఒక్కమాస్టరు హరిసింగ్‌పై తప్ప) పంజాబుప్రభుత్వం వారు తొలగించిరి. పంజాబునుండి నెల కొట్టబడిన మాస్టరు హరిసింగు కపుర్తలా సంస్థానములో వుండును.

సెక్యూరిటీఖయిదీల పైదునురిని, శాసనోల్లంఘన డిటెన్యూలను 9 మంది ని పంజాబుప్రభుత్వము విడుదలచేసెను. కాని వీరి గమనాగమనములు నియమింపబడినవి. ఉపన్యాసములు చేయుహక్కుగూడ నియమింపబడినది. (అ. ప్రె.)

లాహోరు ఆంధ్రసంఘం

లాహోరు ఆంధ్రసంఘం ఆచార్య రంగాగారి అధ్యక్షతన జులై మొదటి వారంలో జరిగినది. జాతీయగానంతో సభ ప్రారంభమైనది. ఆంగ్రులేకాక, దాక్షిణాత్యులును, తెదితరులును అనేకులు సభకు వచ్చారు. ఆంధ్రసీమలోను రాష్ట్రాంతరంగాను ఉన్న ఆంధ్రులను గురించి రంగాగారు గంటసేపు, దీర్ఘోపన్యాసం చేశారు. ఆకెళ్ల సత్యనారాయణగారు, కె. యల్. నరసింహరావుగారు ఉపన్యసించారు. వి. వి. గుప్తగారి వందనవాచకంతో సభ ముగిసినది.

ఖర్గపురము

తెలుగు విద్యాపీఠమువారు డాక్టరు ఎల్. ఆర్. కృష్ణరావుగారి అధ్యక్షతన హోమియోపతి వైద్యసంఘ సమావేశం జులై 1న చేసినారు. విద్యాపీఠాధ్యక్షులు ఎం. ఎ. ఎన్. చౌదరిగారు ప్రారంభించారు. తెలుగు విద్యాపీఠం యాజమాన్యాన బీదసాదల కొరకు హోమియోపతి ధర్మవైద్యశాల పెట్ట నిశ్చయించారు. వైద్యసంఘమును విద్యాపీఠమున కనుబంధముగా నడుపవ తీర్మానించారు. డా॥ యల్. ఆర్. కృష్ణరావుగారు అధ్యక్షులగను, అబ్దుల్ అజీం గారు ఉపాధ్యక్షులుగను, సి. హెచ్ వీరభద్రరావుగారు కార్యదర్శిగను, కోశాధిపతిగను, పి. కె. పట్నాయక్, యస్. సి. హెచ్. నరసింహం, జె. సూర్యనారాయణగార్లు సభ్యులుగను వైద్య సంఘం ఏర్పాటైనది.

రైతు కాంగ్రెసు ప్రచారం

గుంటూరుజిల్లా రైతు కాంగ్రెసు ప్రచార దళమువారు గుంటూరుతాలూకా చింతపల్లిపాడు, వంగిపురం, చేపాడు, పల్లిపాడు, కంతేరు, మంగళగిరి, బండారుపల్లి గ్రామాలలో జులై 11 నుంచి 21 వరకు సంచారంచేసి ఊరూరా సభలు చేశారు. జిల్లారైతు కాంగ్రెసు అధ్యక్షులు అంచే జగన్మోహనరావు, సహాయ కార్యదర్శి బి. సత్యనారాయణరెడ్డి, నంబూరు మధుసూదనరావు మున్నగువారు రైతులను ప్రబోధిస్తూ ఉపన్యాసాలు చేశారు. ఉపన్యాసాలతోబాటు బుర్ర కథలు చెప్పడమైనది. సత్తెనపల్లి తాలూకా డెల్టా పల్లి ప్రాజక్టు నిర్మించి గోరినాగు.

సంయుక్తజాతుల సమాఖ్య

అమెరికన్ సెనెట్ చర్చ

వాషింగ్టన్, జూలై 24: సంయుక్త జాతుల సమాఖ్య విషయమై సెనేట్‌లో నేడు రెండవరోజు చర్చజరిగెను. డెమోక్రాట్ మెజారిటీ నాయకుడు బార్క్లే ఇలా అన్నారు: 1919 లో నానాజాతి సమితిని సెనేట్ స్వీకరించలేదు. మనమిప్పుడు చేసిన తప్పులు ఈసారికూడా తిరిగి చేయకూడదు."

డెమోక్రాట్ విసాలేమనిస్టు వీలర్ ఇలా అన్నాడు. ఏమి పరారు నామాలు వ్రాసుకొన్నప్పటికీ ఏమి మరతులు చేసుకొన్నప్పటికీ, మాస్కో ఆధ్వర్యంలో ఉన్న ప్రాచ్యానికీ, బ్రిటను అమెరికాల ఆధ్వర్యంలో ఉన్న పశ్చిమానికి రహస్య విరోధి మున్నదని గమనించాలి. మన మీ సంయుక్తజాతి సమాఖ్య కంగీకరించినప్పటికీ, శాంతి లభిస్తుందని అనకోటం కేవలం భ్రమనిర్మాణమే. భవిష్యత్తులో ఒక మహాయుద్ధం రాకతప్పదు. అయినప్పటికీ, సంయుక్తజాతి సమాఖ్యకు తన వోటును ఇస్తానన్నాడు.

ఆంధ్రకాంగ్రెసు పత్రము

కాంగ్రెస్ కార్యసంఘ వైఖరివార్త

డాక్టరు పట్టాభిగారినిరాకరణ

(స్వకీయవిలేఖరి)

బందరు, జూలై 25: కాంగ్రెస్ కార్యసంఘసభ్యుడు డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు 19 సాయంత్రం బెజవాడలో చేసిన ఉపన్యాసంలో "ఆంధ్ర కాంగ్రెసుసంఘ పత్రికను హస్తగతం కాంగ్రెసు కార్యవర్గము నిర్లక్ష్యభావంతో నిర్వహించడం క్షమార్హమే"ని ఆంధ్రపత్రిక విలేఖరి వ్రాసిపంపిన పాఠభాగం చూపి దీని తాత్పర్య మేమిటి? కాంగ్రెసు కార్యసంఘంవారు అధికార పురస్సరంగా యీవిషయం విచారించి అభిప్రాయం తెలియచ్చినారా? లేక సంఘ సభ్యులు మూలవాణిగా హెచ్చరించినారా అని నేను ప్రశ్నించగా తాము ఆ ఉపన్యాసంలో అలాటిమాట చెప్పిఉండినేదనీ, అది నిరాధారమైనదనీ పట్టాభిగారు బదులు చెప్పారు.

కాంగ్రెస్ సభా నిషేధం

సత్తెనపల్లి సమితి కార్యదర్శి ఆక్షేపణ

సత్తెనపల్లితాలూకా కాంగ్రెసు ఎసెంబ్లీవారు అమరావతిలో 20 న చేయదలచిన సభను గుంటూరుజిల్లా మేజస్ట్రేటు నిషేధించినందుకు ఆక్షేపిస్తూ తాలూకాలోనూ యితరత్రా లోగడను, యిప్పుడును యిలాటిసభలు నిరాటంకంగా జరుగుచుండగా యిలా నిషేధించటం అక్రమమని సదరు కాంగ్రెసు సమితి కార్యదర్శి దార్ల వేంకటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.

కాంగ్రెస్ ప్రచారము

నంద్యాల జులై 21: కర్నూలుజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యదర్శి నివర్తి వేంకటసుబ్బయ్యగారు, మరికొందరు జులై 5 నుంచి 11 వరకు కోయిలకుంట్ల తాలూకాలో సంచారంచేసి కాంగ్రెస్ ప్రచారము కావించి నిర్మాణకృషికి ధనం సేకరించినారు.

ప్రకాశం నిధి

విశాఖపట్నం విద్యార్థి కాంగ్రెసువారు ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం నిధికి వేయినూట పదార్లు సమర్పించి తీర్మానించరని తెలుపుతూ తనతరఫున విద్యార్థి కాంగ్రెస్ సంస్థలుగూడ సదరు నిధిక ఉత్సాహంగా చేయూతనీయవలెనని విన్నవిస్తూ విశాఖ విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి కె. యస్. శాస్త్రిగారు విజయనగరం నుంచి వ్రాస్తున్నారు.

ఆగస్టు 2 నుండి 9 వరకు ఆంధ్రకేసరి వారము జరిపి విరివిగా నిధి సేకరించ వలెనని ఆంధ్రవిద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి బి. హే. భాస్కరరావుగారు విద్యార్థి, యువ కాంగ్రెస్ సంఘాలవారికి విజ్ఞాపన చేస్తున్నారు.

రైతాంగము, జనసామాన్యము విరివిగా విరాళాలిచ్చి ప్రకాశంనిధి వనూలు కతోడ్పడవలెననికోరుతూ ఆంధ్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి నన్నపనేని వేంకట సుబ్బయ్యగారు ప్రకటిస్తున్నారు.

దేహశుద్ధి కేసు

ముద్దాయిల విడుదల

తెనాలి, జులై 22: చింతలసూర్యనారాయణ మరికొందరు యీ తాలూకా బాపులూరులో క్రైస్తవ మతప్రచారకుని కొట్టినారనే కేసు సబ్ మేజస్ట్రేటు విచారించి సదరు ముద్దాయిలు నిర్దోషులని తీర్పు చెప్పి విడిపించారు.

కృతజ్ఞత

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శి భాస్కర్ల సోమచంద్ర భాస్కరరావుగారు ఇలా వ్రాస్తున్నారు.

మాతండ్రిగారు శ్రీ భాస్కర్ల ఈశ్వరుడుగారు దివంగతులైన సందర్భమున నాపట సానుభూతి తెలిపిన బంధుమిత్రులందరకును నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

కలరా

మార్కాపురం తాలూకా గంగప్పాలెం, బోయలపల్లి, దువ్వలి, చిన్నసుడిపాడు, అసానాబాదు, కొల భీమునిపాడు చుట్ల, మిట్ల, గజ్జలకొండ, కరోళ్ళ గ్రామములలో జూన్ 16 నుంచి జులై 16 వరకును కలరావ్యాధి 168 మందికి సోకి 67 మంది మరణించారు. ఆరోగ్య పాలనాధికారులు వ్యాధి నరికట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.

మృతి

రేపల్లె, జులై 21: బాలకృష్ణా ప్రెస్ వర్కింగ్ కంపెనీ మేనేజరు కొలిశెట్టి గోపాల కృష్ణయ్యగారు చిరకాలం వ్యాధిపీడితులై నేడు కాలంచేశారు. వీరి గౌరవార్థము మిల్లు మూశారు.

మద్రాసులో రిక్షా బండ్లవాళ్ల సమ్మె

పోలీసులదాడి: రిక్షావాళ్ల ఆందోళన

మద్రాసు, జూలై 25: నిన్న ఉదయం, 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు షుమారు 600 మంది రిక్షా బండ్లను ట్రాఫిక్ అటకాయించినారనే కారణమున పోలీసులు పట్టుకొని పోలీసు స్టేషన్లకు తీసుకు వెళ్లినారు. ఈ రిక్షావాళ్లలో సెల్లూరు, చిట్టూరు, పల్లాలనుంచి, నైజాం ఇలాకానుంచి పొట్ట చేతపట్టుకువచ్చిన బోయిలే హెచ్చుమంది. జార్జిటౌను అంతటిలోనూ పోలీసులు గాలించి, పూల అంగడి, లాకౌలేడి, ఎలిఫెంటు గేటు, బ్రాడ్వే, ఏడుబావుల పోలీసుస్టేషన్లకు వాళ్లను చేర్చారు. వీరందరిని ఇవాళ ఉదయం జార్జిటౌను గౌరవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు, రామానుజరావు మరి ఇద్దరి ఎదుట హాజరుపెట్టిరి. వారిలో చాలమందికి మేజస్ట్రేటులు ఒక్కొక్క రూపాయి చొప్పున అపరాధము విధించిరి. మరికొంతమందిపై కేసులు దాఖలుకాలేదు. పోలీసుల ఆకస్మాత్తు దాడికి అసమ్మతి సూచకంగా తెలుగు రిక్షాబండ్లవాళ్లు నిన్నటి నుంచి ఇవాళ్లనూ సమ్మె చేసినారు. రెండువేల మంది తెనుములో ఊరేగింపు చేశారు.

శ్రీ తట్టా రాఘవాచారిగారి ప్రకటన

ఈ సందర్భమున కార్మిక నాయకులు శ్రీ తట్టా రాఘవాచార్లు ఈవిధంగా ప్రకటిస్తున్నారు:—మద్రాసు నగరంలో రిక్షా బళ్లవాళ్ల అవస్థలు నానాటికి పెరిగిపోతున్నవి. రోజంతా కష్టించి పొట్ట పోసుకొనుము నాన్నుడబ్బులైనా గడించుకోలేని నోరువాయీలేని అమాయకులపై పోలీసులు అత్యాచారాలకు పూనుకొని మామూళ్లకు బాధిస్తున్నారు. ఈ బాధకు ఒక వేళా పొద్దూ అంటూ లేదు. రిక్షాస్టాండులో నియమసక్రమం సంచోకబళ్లకు, బ్రాహ్మణులకు అడ్డంవచ్చి ట్రాఫికు నాటంకపరచేవాళ్ళను పట్టుకోవలసిందని పోలీసుపై అధికారులు ఉత్తర్వులు చేసినట్ల. మద్రాసు నగరంలో ఉన్న వేలకొద్దీ రిక్షాలకు తగినన్ని బండ్లు నిలచుస్థానములను అధికారులు ఏర్పరచవలసియున్నది.

నిన్నరాత్రి వసంత బంగ్లాలోనూ, ఇవాళ ఉదయం శ్రీరాములనాయుడు పార్కులోనూ బోయీలకష్టనిష్ఠురముల ఆలోచించి, నివారణమార్గము నిర్ణయించుటకు వారిని ఒక సంఘముగా ఏకంచేయుటకు సన్నాహములు జరిపితిమి. మరల 29 తే ఆదివారం ఒక బహిరంగసభ ఏర్పాటుచేయ్యదలచినాము. ఆనాడు బోయీలందరూ వచ్చి వాళ్ల కష్టాలు చెప్పుకోవాలనీ, ఒక సంఘంగా ఏర్పడాలనీ, ఈ అమాయకులైన బృందానికి ప్రజాసేవకులూ, మద్రాసు సుప్రజలూ తోడ్పడాలనీ విన్నవిస్తున్నాను."

మిల్లువస్త్రాలు

మదరాసు, జూలై 23: మదరాసునకు రోజు మిల్లువస్త్రాలు దిగుమతి అగుచున్నవనియు, యికముందు మిల్లులలో సగం సరకు సంచెలు చీరలే నేయించాలని బొంబాయి లేక్ స్టయిలు కమిషనరు ఉత్తరువు చేశాడనియు, కనుక ఆ సరకు యింకా ఎక్కువగ దిగుమతికాగలదనియు, ఈ రాష్ట్రమున బట్టల రేషనింగు చేయు నవసరం లేదనియు, రాష్ట్రీయ లేక్ స్టయిలు కమిషనరు ఎస్. రాఘవాచారిగారు పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా తెలిపిరి.

కాని చాకాకు నుడ్డలకై ప్రతిరోజు కొనాలనద్ద వందలకొద్ది ప్రజ బారులు తీర్చి. మదరాసు బజారులలో నగసదుచున్నారు. జాకెట్టు, రవికల నుడ్డలు, మిల్లు సంచులు బజారులో లేనేలేవు. ఏమున్నా, చేనేత వస్త్రాలే ఎక్కువగరకు అమ్ముచున్నారు. టిటికిన్నీ ధర కంట్రోలు నిదుసూలు ఆగస్టు 15 లోగా రాగిలవని తెలియుచున్నది.

* * *

హిందీ ప్రాథమిక పరీక్షలం దుత్తీర్ణులయినవారు, వ. భా. హిందీ ప్రచార కార్యాలయం నం 5 రంగయ్యనాయుడు స్ట్రీటు పీఠికియందు 2-8 గంటలలోగా స్వయంగా తీసుకొనవచ్చును.

* * *

టి. స్వామినాథనుగారు

హైకోర్టు తీర్పులో విడుదలచేయబడిన టి. స్వామినాథము జి. సి. ఎస్. గారు, రెవన్యూబోర్డు అడిషనలు జాయింటు కార్యదర్శిగ నియమింపబడిరి.

టి. గజపతిరావు నాయుడుగారు, రెవన్యూబోర్డు, అసిస్టంటు కార్యదర్శి, ఉత్తర విజయకమర్షలు కంట్రోలు కమిషనరుగనియమింపబడిరి.

టి. శివశంకరం ఐ. సి. ఎస్. గెజిటు పెంటు కార్యదర్శి ఆగస్టు 2 నుండి సెప్టెంబరు 1 వరకు సెలవుపెంగబడిరి. అడిషనలు సెక్రటరి ఆర్. ఎం. సుందరం గారు వారి సెలవులో ఆపనిగూడ చేయుచుందురు.

సంకురుమయ్య ప్లీడర్లపై ఎక్కిపచ్చాడా!

రాజమండ్రి బార్ ఎసోసియేషన్ వారి సంతాపము

రాజమండ్రి, జులై 23: "రెండు సంవత్సరాలలో మృత్యువేతత ఏడుగురు ప్లీడర్లను పొట్టన పెట్టుకున్నది. ప్రత్యేకం రాజమండ్రి ప్లీడర్లపై కన్ను వేసినట్లున్న"దని అవసరాల రామారావుగారు కీ. శే. పోకల గోవిందరావునాయుడుగారిని స్మరిస్తూ వ్యాసపసశినారు. ఇటీవల సేకాలంచేసినగోవిందరావుగారిస్మృత్యర్థము జరిగిన బార్ ఎసోసియేషన్ సభకు రామారావుగారు అధ్యక్షతవహించినారు. బార్ ఎసోసియేషన్‌వారు విషాదం వెలిబుచ్చారు. అన్ని కోర్టులలోను న్యాయవాదులును, న్యాయపతులును గోవిందరావుగారిని స్మరించారు.

కాంగ్రెసు అసెంబ్లీ పార్టీసభ

మదరాసు, జులై 25: మదరాసు కాంగ్రెసు అసెంబ్లీ పార్టీసభ జరుపదలచిన కన్వీనరు ఎం. భక్తవత్సలంగారు సర్దారు పటేలుగారికి వ్రాయగ, అప్పట్లో జరుపవలదనియు, తనను వచ్చి చూడమనియు వారు జవాబు వ్రాసినట్లు తెలియవున్నది. అందుచే యీమధ్య అనుకున్నప్రకారం యీనెల 29 వ తేదీన సభ జరుపరనియు, భక్తవత్సలంగారు పటేలుగారిని చూచి వచ్చిన తర్వాతగాని సభజరుపు తేదీ నిర్ణయింపబడదనియు తెలియుచున్నది.

వి. వి. గిరిగారు కలకత్తాలో రైల్వే బోర్డు కార్మికనాయకుల సమావేశమునకై, నిన్న వెళిరి.

కావలెను

మొదటి తరగతి ఫిట్టర్లు, టర్నర్లు, మోల్డర్లు, పనిముట్లు తయారుచేయువారు, నెలకు రు 100/- లు అంతకుపైబడిన జీతముమీద, కటక్ జిల్లా, బరాంగ్‌లోని శ్రీ దుర్గా గ్లాస్ వర్క్సందు పనిచేయుటకు కావలెను. అభ్యర్థులకు పెక్కు సంవత్సరాల అనుభవ ముండవలెను.

యోగ్యతాపత్రముల నకళ్లతో దరఖాస్తులు మేనేజరుపేర సంపుకొనుడు.

RIMI PRODUCTS

ప్రొడక్టులు

వైద్యులకు సహాయకారిగా నుండి రోగులకు గుణము కలిగించును.

అమియోపిల్: పాండురోగమునకు (రక్తక్షీణతకు) నిస్సత్తువునకు అమోఘమైన మందు. ధర 20 బిళ్లలు రు 1-14

కలోకిల్: అన్నివిధములైన నొప్పులకు దివ్యౌషధము. అజీర్ణపు కడుపునొప్పులను, గుండెనొప్పులను, తలనొప్పిని, హార్నియానొప్పులను తగ్గించును. అపిష్టు నొప్పులు (ముట్టుకుట్టు) కూడా వెంటనే తగ్గించును. ధర 12 బిళ్లలు అ 8

పి. ఎస్. ఆర్. 3: బలమునకు, ధాతుపుష్టికి, కామశక్తికి యుక్తమైనమందు. వీర్యమును వృద్ధిపఱచి ఎల్లరకును దాంపత్య జీవితానందము కలిగించును. ఇది పురుషులకుమాత్రమే. ధర 25 బిళ్లలు రు 5/-

పైరెక్సిల్: మలేరియా జ్వరమునకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. ఆరంభదశలో నున్న బోదజ్వరమును మిగత అన్నిజ్వరాదులను (టైఫాయిడ్ తప్ప) నివారించుఔషధము. ధర 10 బిళ్లలు అ 10

వివరములు, యేజన్సీషరతులు మాన్యుఫాక్చరర్లనుండి తెలిసికొనవచ్చును.

THE RESEARCH INDIAN MEDICAL INSTITUTE, LTD.,
103, Armenian St., G. T., Madras.

Phone: 4498 — Grams: Telchamber.

ANDHRA CHAMBER OF COMMERCE — PROGRESS THROUGH COMMERCE

ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.

వై. ఎం. ఐ. ఏ. బిల్డింగ్సు, నెం. 9, ఆర్మీనియన్ వీధి, జార్జిటౌన్, మదరాసు.

ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు యాజమాన్యమున, దానికి అనుబంధింపబడిన హ్యాండ్ లూం క్లాత్ మర్చంట్సు అసోసియేషన్సుయొక్కయు, కాటేన్ యిండస్ట్రీస్ అసోసియేషన్సుయొక్కయు, సదరు వ్యాపారములోని సభ్యులయొక్కయు, అందుకు సంబంధించిన తదితరులయొక్కయు, మహాసభ 1945 జూలై 28 వ తేదీ శనివారము సా॥ 4-30 గంటలకు ఛేంబర్సు ఆవరణలో జరుగును. ఈ వ్యాపారమును కంట్రోలుచేయుటకు గవర్నమెంటు తలపెట్టిన విషయము చర్చింపబడును. మద్రాసు-మాజీమంత్రిగారైన శ్రీ వి. వి. గిరి, సభను ప్రారంభించెదరు. ఛేంబర్ అధ్యక్షులైన శ్రీ సి. శేషాచలం ఎం. ఎ. బి. ఎల్. అధ్యక్షతవహింతురు. ఈ వ్యాపారమున సంబంధముగల మెంబర్లు తమతీర్మానములు ఛేంబర్ ఆఫీసుకు 28 వ తేదీలోగా చేరునట్లు పంపవలెనని కోరబడుచున్నారు.

25—7—1945, మదరాసు. } టి. వి. ఎతిరాజులుచెట్టి, బి. ఏ. గౌరవ కార్యదర్శి.

ముద్దు లొలుకు ముఖారవిందము

మీరు యెన్నడునుబడయజాలని గొప్ప ఆస్తి, సుందులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే నిజమైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన లైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్



GSK 1 TG

ప్రతి ముఖ్యపట్టణములో ధారాళమైన మరణులమీద నమ్మకమైన సబ్ ఏజంట్లు కావలెను.

కుష్ఠు వ్యాధి

పదేండ్ల కుష్ఠువ్యాధి గూడ నయమయినది

చికిత్స పొందినది 8 నెలలు మాత్రమే

భ్రమతమారి నిజముగా సంజీవి

టిటాఘర్ నివాసి ఒకరు వ్రాసిన యీ దిగువ జాబును చూచినచో, దానిలోని విషయములు యెంతవారి మనసును కరగింపకమానవు. సరియైన చికిత్స చేసికొనక నిజముగా లక్షలకొలది ప్రజలు యేండ్ల తరబడి అనవసరముగా యీ ఘోరవ్యాధి నుండి బాధపడుచున్నారు. అరుదు వ్రాసిన జాబు చదువుడు.

"నేను పది సంవత్సరములు కుష్ఠురోగము అనుభవించినాను. అనేక చికిత్సలు చేయించినాను. ఏమి లాభము లేకపోయినది. నిరాశ కలిగినది. ఎన్నోసార్లు చచ్చుటకు ప్రయత్నించితిని. కష్టము భరించలేక చావు సదా కోరుచుండెడి. పొదుము తీయుటకైనను వీలు లేకుండెను. నా కష్టము నే నెరుగుదును. ఆ భగవంతు డెరుగును. వ్యాధివలన శరీరమంత చచ్చినది గాని ప్రాణము మాత్రము పోలేదు. ఇట్టి తరుణములో భ్రమరమారి దివ్యౌషధములమహిమ తెలిసికొని ఎనిమిది నెలలు చికిత్సపొందితిని. ఇపుడు నాశరీరము దివ్యమైనది. నిరోగిగా నున్నాను. వ్యాధి భయము కూడా లేదు. భ్రమరమారి సంజీవి కానిచో నా కింతటి గుణము మరి యే దివ్యౌషధములవలన కూడ ప్రాప్తించకుండును.

(సం) భాగీరథి బిశాల్, టిటాఘర్.

కుష్ఠువ్యాధితో బాధపడుచున్నవారు, వారి వ్యాధిలక్షణము లన్నియు పూర్తిగా తెలుపుచు దిగువ చిరునామాకు వ్రాసినచో, తగిన సలహాయున్ను ఔషధమున్ను పంపబడును.

రాజవైద్య బి. యస్. రావుగారి
గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసి
బరంపురం.

వారి స్వేచ్ఛకు మూలరహస్యము

ధనికులయిండ్లలో పుట్టినదికాదు. తలిదండ్రులకు ఒక్కసారి పైనుంచి ధనపు సంచులు పడలేదు. వారిది సామాన్య జీవితము. కొన్నియేండ్లక్రిందట, అనుభవముగల ఒక యిన్సూరెన్సుయేజంటు సలహా ననుసరించి, వారు భవిష్యతుకు తగిన కట్టుదిట్టముగా ఎండోమెంటు పాలిసీలను తీసికొనిరి. అందువల్ల బిడ్డలపరిస్థితినవిద్య, వివాహము, ప్రశాంతజీవనము యేర్పడుటకు అవకాశము కలిగెను. బిడ్డలు సుఖముగాను, నిర్విచారముగా వున్నారు. "సికాయిస్" పాలిసీలవల్ల వారికి రక్షణ యేర్పడినది. మీరుగూడ నిర్విచారముగ నుండవచ్చును. మా కొక కార్డు వ్రాయుడు. వివరములన్నీ మీకు తెలుపుతాము.

సౌత్ ఇండియా కోఆపరేటివ్
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
భాటర్ బేంకి బిల్డింగ్సు, అడ్మినిస్ట్రేషన్ వీధి, ఎస్ప్లనేడు,
పోస్టు బాక్సు నెం 182. మద్రాసు.

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

ఒరిస్సాలో 10 లక్షల ఆంధ్రులు

ఓడ్రం నేర్వకతప్పదా? పర్లాకిమిడిసభ తీర్మానం

పర్లాకిమిడిలో సి. వామనమూర్తిగారి అధ్యక్షతన జూలై 2 వ వారంలో సభ జరిగినపుడు ఆంధ్రుల యిబ్బందులనుగురించి పి. వైకుంఠంగారును, కస్పగంటల సుబ్బరావుగారును ఉపన్యసించారు. ఒరిస్సాలోనున్న 10 లక్షల మంది ఆంధ్రులు ఓడ్రం నేర్వవలెనని ఉత్కళ విశ్వవిద్యాలయంవారు నిర్బంధించటం అన్యాయమని వామనమూర్తిగారు వెల్లడిస్తూ రామిసైలు కమిటీ శిఫారసులను ఖండించారు. ఒరిస్సా గవర్నరు ఆంధ్రుల హక్కులు కాపాడవలెనని కోరుతూ సభవారు తీర్మానం చేశారు.

నివేదిక దురన్యాయం

జయపురాంధ్రుల తీర్మానము

కోరాపుట్టి జిల్లా ఆంధ్రసంఘమువారు జూలై 15 న జయపురంలో ఆంధ్రుల మహాజనసభ చేశారు. ఉపన్యాసాల అనంతరము యీ విధంగా సభవారు తీర్మానించారు.

గవర్నరు రక్షించవలెను

ఒరిస్సా డామిసైలు కమిటీ నివేదిక దురన్యాయము, ఒరిస్సాలోని ఇతర భాషలవారిని అణచివేసితొలగించే ఉద్దేశము కలది కనుక గవర్నరు మెజారిటీ నివేదికను త్రోసివేసి మైనారిటీ శిఫారసులను మంజూరుచేయవలెని. మైనారిటీలకు హాని కలుగకుండా గవర్నరు కాపాడవలెను.

జయపురంలో తెలుగుపిల్లలకు పాఠశాలపెట్టి ఏర్పాట్లు కార్యసంఘంవారు వెంటనే చేయవలెను.

ఒరిస్సా దక్షిణాదిని సెకండరీ స్కూళ్ళలోను, హైస్కూళ్ళలోను భాషేతర విషయాలలో ఒరిస్సా అధికోర్టు తెలుగు ఓడ్రభాషలలో విద్యాభ్యాసం చేయించి ఆ భాషలలోనే పరీక్షలు చేయవలెనని కోరడమైనది.

జయపురం హైస్కూలు లోయర్ సెకండరీ డిపార్టుమెంటులో కండైన్డ్ సెక్షన్లు తిరిగి పెట్టవలెనని కోరాపుట్టి ఏజెన్సీ బిల్లాబోర్డు అధ్యక్షుని కోరినారు.

డుడుమా స్థల వివాద

నైజాముకు ఆంధ్రప్రాంతాల దత్తత

తూర్పుకృష్ణా ఆంధ్రమహాసభవారి తీర్మానము

తూర్పుకృష్ణా ఆంధ్రమహాసభా కార్యవర్గం బందరులో 23 న తేళుమళ్ళ రామచంద్రరావుగారి అధ్యక్షతన సమావేశమై డుడుమా జలపాతం తమదేనని ఒరిస్సా శాసనసభా కాంగ్రెసు పార్టీవారు చేసిన తీర్మానం ఖండించారు. మద్రాసు ప్రభుత్వంవారు వెంటనే ఆ జలపాతం పని ప్రారంభించవలెనని కోరినారు.

మచిలీపట్నమును, ఆ పరిసర ప్రదేశములను నైజాముకు ఇవ్వడానికి యీ జిల్లా ప్రజలుసమ్మతించరని ఉద్ఘాటిస్తూ ప్రజాభిప్రాయ విరుద్ధముగా యీ పని తలబెట్టవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.

కీ॥ శే॥ సయ్యద్ అహమద్‌గారు

కడప, జూలై 23: సయ్యద్ అహమద్ సాహెబుగారు మొన్నరాత్రి 60 వ ఏట స్వగృహంలో కాలధర్మం చెందారు. వీరు కడప మునిసిపల్ కౌన్సిలరు వైస్ చైర్మెను. 25 సం॥ నుంచి మునిసిపల్ కౌన్సిలరుగా ఉన్నారు. 15 సం॥ నుంచి కడప అంజుమాన్ - ఇస్లాహ్ కార్యదర్శిగాను ఉన్నారు. మతాచారములలో ఉదారులు. ముస్లిములలోను, అంతికన్న అధికముగా హిందువులలోను వారికి మిత్రబలగముకలదు. పట్టణములోని హిందువులును, ముస్లిములును నాయకుని, మిత్రుని కోల్పోయారు.

కీ॥ శే॥ బొప్పూడి హనుమంతరావుగారు

గుంటూరు పట్టణ కాంగ్రెసు సమితి కార్యదర్శి త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్తగారు ఇట్లు వ్రాస్తున్నారు:

శ్రీ బొప్పూడి హనుమంతరావుగారు 19 న క్రోధి పార్థివ సంవత్సరానికి అక్కడ పాము కరచి కాలంచేశారని వ్రాయుటకు చింతిస్తున్నాను. 1942 ఆగస్టు సంచలనమున వీరిని సర్కారువారు జైలులో వేసినారు: యువకుడు. విద్యావంతుడు, కాంగ్రెసువాది. వారి కుటుంబమునకు కాంగ్రెసుసమితి తరపున సానుభూతి తెలుపుచున్నాను.

గుంటూరు జిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి కోగంటి వేంకట్రామయ్యగారు శ్రీ హనుమంతరావుగారి మృతి పరితపిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుచున్నారు.

నిజాం సంస్థానములో ఆహార పరిస్థితులు

సంస్థాన రెవెన్యూశాఖ సభ్యుని వివరణము

హైదరాబాదు, జూలై 24: రెవెన్యూశాఖ సభ్యులగు సాలీజంగారు నిజామ్ సంస్థానమునందలి ఆహార పరిస్థితులను పత్రికా ప్రతినిధుల సభలో ఈరీతిగా వివరించి చెప్పిరి: కాపుజారికిగాను ఒకలక్ష టన్నుల ఆహార ధాన్యములను నిలవచేయు ఆశయముతో ప్రభుత్వంవారు పనిచేయుచున్నారు. ఇండియా ప్రభుత్వంవారితో చేసికొన్న ఒప్పందములతో సహా, అన్ని విధములైన అవసరములకు డిసెంబరు అంతమువరకు సంస్థానమునకు, ఒకలక్ష 50 వేల టన్నులు కావలసి యున్నవి. 9 పట్టణములలో రేషనింగు ప్రవేశపెట్టియున్నాము. అసమానత్వం లేనట్టి సులభంగా అమలుచేయ వీలుపనట్టి, అందరికి న్యాయముగానుండు మంచి రేషనింగువిధానము కనుగొన ప్రభుత్వంవారు ప్రయత్నించుచున్నారు. బియ్యపుపరిస్థితి సంతృప్తికరముగా వుండుటచే బియ్యపు రేషను హెచ్చింప వీలయ్యెను. ఇండియా ప్రభుత్వంవారు మనకు 12 వేల టన్నుల గోధుమలు ప్రత్యేకించినందున గోధుమ సాగు విస్తీర్ణము తగ్గుటవల్ల అంతబాగాలేని గోధుమల పరిస్థితి అభివృద్ధియైనది.

సంస్థానములో పండుచున్న చెరుకు గడలో అనుకొన్నంత చక్కెర లేక పోవుటచేతను, పనివళేమున లేని యితర కారణార్థములవల్లను చక్కెర రేషను తగ్గించవలసి వచ్చెను. కాని ఎరువుకుగాను పేరుసెనగ పిట్టును గనుమతిచేసి చెరుకుగడపంటను అభివృద్ధిచేయ ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు.

ఆహారధాన్యములలో 100 కి 2½ పంతులుమాత్రమే వృథాగా నష్టమయ్యెను. ఇది విపరీత మెంతమాత్రముకాదు. ఆహార పదార్థములను పండించుటకై ప్రారంభింపబడిన ఉద్యమము జయప్రదమైనది. ఘనతవహించిన నిజామ్ ప్రభువు ఆజ్ఞానుసారము 'ఒక గిడ్డంగులట్రస్టు' యేర్పరుపబడినది. ప్రారంభమున దీనికి పెట్టుబడిగనను 50 లక్షల రూపాయలు. మందుగుండు సామగ్రి ఉత్పత్తిశాఖనుండి 50 నిస్సెన్ హట్లను (కొఠములు) 50 ఎక్. బి. హట్లను పుచ్చుకొనుటకు రేపాట్లు జరిగినవి. ఈ కొఠములవల్ల తరుచుచల్ తగ్గునని, స్థానిక గిడ్డంగులనుపై ఒత్తిడితగ్గునని ఆశించుచున్నాము.

నిజామాంధ్ర జాతీయపక్ష వార్షికోత్సవము

జడ్చర్లలరావుపేటలో జూలై 8 న జడ్చర్లరావుపేట కేశవరావుగారి అధ్యక్షతనఆంధ్ర జాతీయపక్ష వార్షికోత్సవ మహాసభ జరిగినది. మూడు జతల యెడ్లు కట్టిన బండిపై సంస్థాన కాంగ్రెసు నాయకులు స్వామి రామానంద తీర్థగారిని, సభాధ్యక్షుని ఊరేగించారు. అనంతరం జాతీయగానము పతాకప్రతిష్ఠ లాంఛనాలు జరిగినవి. స్త్రీలు హెచ్చుగా సభకు రావడము ఒక విశేషము. జడ్చర్లలరావుపేట జనుల తరపున నెలంపల్లి రామచంద్రయ్యగారు నాయకులకు స్వాగతం చెప్పారు. స్వామిరామానందతీర్థగారును, మందుముల నరసింగరావుగారును మాట్లాడినమీదట యల్లాప్రగడ కృష్ణమూర్తిగారు భారతదాస్యమను బుర్రకథ వినిపించారు. చండాల రామకవిగారు పాలేరు రైతుల కష్టాలను గురించి కవనం చదివారు. ఖద్దరు ప్రదర్శనం చక్కగా ఏర్పాటైనది. సభ జరగటానికి నిజాం సర్కారువారు ఉత్తర్వు మంజూరుచేసినప్పటికి స్థానికాధికారులకు సకాలంలో చేరనందున సభ యథావిధిగా జరిగే కీలులేక ఆటంకపడినది.

పశుగ్రాసము లేదు

జనులకు తిండిగింజలు లేవు

నర్సాపురం, జూలై 23: పుష్యమి కాలం జరిగిపోతున్నా ఇంతవరకు వానలు పడలేదు. ఈ తాలూకా దక్షిణాన గ్రామములలో పసువులకు మేత, జనులకు తిండిగింజలు పూర్తిగా అయిపోయి ప్రజలు చాలా కష్టపడుచున్నారు. రూపాయలుగా యీసరికి రాగిపైరు ఎదిగి పడుతూ ఉండేది. ఈతూరి కొన్నిగ్రామాలలో ఆపైరు కూడా పెట్టలేదు. రైతులు దిగులుపడి ఆకాశంకేసి వర్షజలంకై ఎదురుచూస్తున్నారు. తిండి కాటకంచేత దొంగతనాలు జరుగుచున్నవి.

కీ॥ శే॥ తుమ్మపూడి రామయ్యగారు

రాజమండ్రి జూలై 23: శ్రీ తుమ్మపూడి రామయ్యగారు నిన్న కాలంచేశారు. వీరికింకా డెబ్బదేసారం 35 ఏండ్లు నిండలేదు. ఈ తరి పత్రికా ప్రముఖులలో సరస వ్యాపార పరులికి, ఆప్యాయ అదరములకు చేరుపొందినవారు. వీరి మృతికి పరితపిస్తూ వస్త్రవ్యాపారి, సమస్తాల సంఘములవారు సభలుచేసి తీర్మానాలుచేశారు. కీర్తిశేషుని గౌరవార్థము బట్టలకొట్లన్నీ నేడు మూసివేశారు.

నోటీసు

ఏలూరు సబు కోర్టులో
A. S. 413/44.

అప్పిలెంట్లు:—మేదూరి వెంకటప్రభాకరరావు వగైరా.

రెస్పాండెంట్లు:—మేదూరి వర్ధనయ్య అనే సూర్యవర్ధనం వగయిరా.

రెస్పాండెంట్లు (3) మేదూరి సీతారామశర్మ (4) యోగోపాలస్వామి, సా॥ మండపాకగార్లకు.

తగుదరకు డి॥ మునసబుకోర్టు ఫయిలు O. S. 37/42. దావాలోని తీర్పుపైన చేయబడిన పై అప్పీలు 3,4 రెస్పాండెంట్లకు నోటీసులు నిమిత్తం ది 1-8-45 తేదీ వాయిదా అయియున్నది. ఆతేదీని వారు హాజరు కానియడల, వారి పరోక్షమందు అప్పీలు విచారణ చేయబడును.

బి. రాజగోపాలరావు,
అప్పిలెంట్ల వకీలు.

అందరికీ ఉచితము

మా లండన్ న్యూ గోల్డు వ్యాక్తిపరచుటకుగాను; ప్రస్తుతము 4 జతలు ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒకవుంగరం, లాకెటులో ఒక గొసులు, ఒక జత చెవుల పోగులు కలిగిన ఒక సెట్టు, అన్ని మంచి డిజైనులు కలవి ఈ కన్సెషన్ తీసివేయకముందే వ్రాసికొనువారికి యిచ్చుటకు నిశ్చయించుకొన్నాము. ఈ బంగారం, గీటు రాతిమీద అసలు బంగారుకు సమానంగా గీయును. అసలు బంగారుతో దీన్ని కలుపవచ్చును. పవిత్రమైన క్వాటిలాగను, వివరములు వుచితము. ఆశాభంగము చెందకుండా యిప్పుడే వ్రాసికొనుడు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. 1 (2-150)

L. C. COMPANY.
P. B 165, (A. P. M) Lahore.

ఒక ప్రాచీన వైద్యము

ఈ విధముగనే మంచి సమాచారములు విస్తరించుచున్నవి

ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటర్ బడ్డలను బాగుగా రక్షించుచున్నది

WOODWARD'S
GRIPE WATER
keeps baby well

"పాములతో పోరాడు" నర్తుగలదే అసలైన వుడ్ వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-WW111-117 TEL W. WOODWARD LTD, LONDON, ENGLAND

నెజిల్స్ మాల్టెడ్ మిల్క్

విటమిన్ "బి" చేరినది

సంపూర్ణారోగ్యము, ఉత్సాహాతిశయములను ఒనగూర్చుటకు పెట్టినది పేరు.

సర్వశాలా పాఠశాలలయందు మార్గదర్శిత్వములో, శ్రమవిశ్రాంతులో, అలసట తెలియకుండావుండి శారీరకావస్థయే సగ్రసుమైన ఆరోగ్య చిహ్నము. మీరు మీవారిలను అట్టి ఆరోగ్యవంతులు కావలెనని అనుకొనినా! నెజిల్స్ మాల్టెడ్ మిల్క్‌లో ఇమిడివున్న "విటమిన్ బి" అనే సత్తు మిమ్మలను ఆరోగ్యవంతులుగా చేసి తీరును. ప్రతిదినము ఈ మాల్టెడ్ మిల్క్‌ను పేలుంచి పలితమును పొందుడు. పరిశుభ్రమైన పాలు, పొడి పిండితో పాటు "విటమిన్ బి" చేర్చబడిన నెజిల్స్ మాల్టెడ్ మిల్క్ కేవలము సులభ్యమైన ఉల్లాసమును కలిగించెడి పానీయము మాత్రమే కాకుండా అలభ్యమైన ఔషధముగా కూడా ఉపకరించును.



ఆరోగ్యమునకాక్షించువారికి నెజిల్స్ మాల్టెడ్ మిల్క్ పైనందినావసరమే.

"విటమిన్ బి"లో పెంచిన కలుగు అరిష్టములు అజీర్తి, పెరుగుదల తగ్గుట, తూకము తగ్గుట, సత్తువలేకపోవుట, త్వరలో అలసట చెందుట, మలబద్ధము ప్రారంభమగుట మొదలైనవి. నెజిల్స్ మాల్టెడ్ మిల్క్‌లో అదనముగా జేర్చిన "విటమిన్ బి"పైన వివరించిన లోటుబాట్లను కలుగకుండా చేసి ఉత్సాహోద్రేకములను ఎడతెగకుండాయుంచును.



యునైటెడ్ యిండియా లైఫ్ ఆస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

మదరాసు.

1944 డిసెంబరు 31 వ తేదీతో అంతమైన సంవత్సరమునకు రివిన్యూ అకౌంటు సంగ్రహము.

కైయిములు & సరెండర్లు	రు.	14,42,435	సంవత్సరారంభమున జీవితభీమా ఫండు	రు.	1,85,58,132
మేనేజిమెంటు ఖర్చులు		19,70,214	అన్యటేల విషయముతో సహా రి అస్యూరెన్సులు మినహా ప్రీమియములు		51,42,610
తరుగుదల, రిజర్వులకు ట్రాన్సఫరు		3,47,216	ఇంకం టాక్సు మినహా వడ్డీలు, డివిడెండ్లు, అద్దెలు		7,93,587
సంవత్సరాంతమున జీవితభీమా ఫండు		2,10,00,515	ఇతర రాబడిపద్దులు		2,71,051
	రు.	2,47,60,380		రు.	2,47,60,380

ఆస్తులు, క్రొత్త వ్యాపారము రికార్డు

లిసఖాలమీద అప్పులు	11,96,680
కంపెనీ పాలిసీలమీద రుణములు	23,00,216
గవర్నమెంటు మరియు అప్రూవుకాబడిన సెక్యూరిటీలమీద పెట్టుబడులు	1,23,34,798
గవర్నమెంటు డిపాజిట్లు యితర సెక్యూరిటీలు	21,68,534
భిన్నాస్తిమీద పెట్టుబడులు	28,51,977
నగదు	11,83,983
యితర ఆస్తులు	11,87,964
రు.	2,32,24,152

1944 లో క్రొత్త వ్యాపారము 3 కోట్ల నలభైలక్షల రూపాయలకు హెచ్చినది
అమలులోవున్న మొత్తము వ్యాపారము దాదాపు 11 కోట్లు

దక్షిణ యిండియాలో బ్రాంచీలు:
బెంగుళూరు, బళ్లారి, కాలికట్, కాకినాడ, కోయంబత్తూరు, మధుర, తంజావూరు, తిరువేంద్రం, వెల్లూరు.

టీ వేళ—

పశ్చిమ భారతములో

ధనవంతమైన గుజరాత్‌ను మహారాష్ట్రీయునకు ముఖ్యప్రదేశమై బాళ్లు అప్పలచే నిండిన దక్కన్ పీఠభూమితో పోల్చిచూడుడు. ఇచటి ప్రజలు పొలములలో గాని పట్టణములలో వర్తక వ్యాపారమునందు గానీ కష్టపడి పనిచేయుదురు.

గుజరాతీయులు, మహారాష్ట్రుల ఆచారములు చాలమట్టుకు ఒక్కటిగా నుండును. ప్రాతఃకాలము లేవగా, స్నానముచేసి, ఒక కప్పు తేనీరు త్రాగుట వీరిద్దరి ఆచారము. తేనీటిని సాధారణముగా చైనా గిన్నెలో మరుగ నిచ్చి, తరువాత పాలు పంచదారను తమ రుచికి చాలినంత కలిపి త్రాగుదురు. పల్లెలలో భోజనము మధ్యాహ్నము చేయుదురు గాన ఉదయము తేనీరితోపాటు పండ్లను కూడా తింటురు.

భారతపు ఇతరప్రదేశములందువలె పశ్చిమ కనుమలపై క్రింద ప్రదేశములలో కూడా బ్రూక్ బాండ్ టీ అన్న బహు యిష్టము.

బ్రూక్ బాండ్

"రెండాకులు, ఒకచిగురు."

ఎంపైర్ ఆఫ్ ఇండియా

లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

స్థాపితము : 1897. హెడ్డాఫీసు : బొంబాయి.

48 వ వార్షిక నివేదికలో కొన్ని ముఖ్యాంశములు.

రాబడి మొత్తము ... 1,07,09,000 లకు మించియున్నది

అమలులో నున్న

ఫీమా మొత్తము 17,74,52,000 లకు మించియున్నది

ఆస్తులు ... 6,97,60,000 లకు మించియున్నది

కంపెనీ స్థాపించినది మొదలు చెల్లింపబడిన క్లెయిముల మొత్తము ... 8,83,62,000 లకు మించియున్నది

1897 లో స్థాపింపబడిన ఈ కంపెనీ సౌష్టవమును పెట్టుబడులకును, పొదుపైన మార్పేజిమెంటులకును, కఠినమైన వాల్యుయేషనుకున్ను మిక్కిలి పేరొందినది. కనుకనే ఈ కంపెనీకి వ్యాపారము సేకరించుట మిక్కిలి సులభము.

ఫీమా వివరములకును, ఏజన్సీ షరతులకును ఈ క్రింది బ్రాంచీలలో దేనికైనను వ్రాయగోరెదము.

187, మౌంట్ రోడ్డు, మద్రాసు.

డిస్ట్రిక్టుబోర్డు బిల్డింగు, కాంపెగౌడ రోడ్డు, బెంగుళూరు సిటీ. | హుజూర్ రోడ్డు, కాలికట్. | ముసాఫాబాద్ మౌన్ టెల్, ఆనంద్ రోడ్డ, హైదరాబాదు (దక్కన్).

ఆహారము, జీర్ణశక్తి

పిండిపదార్థములు జీర్ణమగుటకు కావలసిన అమ్లములు ప్రకృతియే పంచిపెట్టును.

ప్రకృతి ప్రసాదించకపోయిన మీ ఆహారములు జీర్ణముచేయుటకు బెంగాల్ ఇమ్యూనిటీవారి బై-డయస్టేస్ ఉన్నది.

బై-డయస్టేస్ BI-DIASTASE

కేవలము తరుమూలికల నుంచి తయారు చేయబడినది.

ఆహారపదార్థము జీర్ణమగుట కనుగుణ ద్రవరూపమునకు దింపును. అజీర్ణము, మందాగ్ని, వాయుకోపము, అధికామ్లపిత్తము, గుండెలలో మంట మొదలగువాటిని నివారించును.

బెంగాల్ యిమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్, కలకత్తా.

బ్రిటిషుప్రభుత్వానికి త్రిశంకు స్వర్గస్థితి

ఎన్నికలఫలితాలతో భారతసమస్య తేలిపోనాలి

సి. ఆర్. ప్రసంగం

చెన్నపురి, జులై 26: "సిమ్లాసభ విఫలమైందన్నాడు గాని వైస్రాయి, వేవెల్ ప్లాను భగ్నమైందనలేదు. తాత్కాలిక ప్రభుత్వనిర్మాణాని కీపథకం సమావేశపరచాడుగాని సమాధానసాధనకు కాదు. ఈ సభలో కాంగ్రెసు అద్వితీయంగా వ్యవహరించినదని యూరోపియన్లు సైతం సెలవిచ్చారు. ప్రస్తుతం బ్రిటిషుప్రభుత్వం గాలిలో ఊగిసలాడుచూ త్రిశంకు స్వర్గంలో ఉండటంవల్ల వేవెల్ లెగించి నీమీ చెయ్యలేకపోయాడు గాని, ఇది పునాదిరాయిగా రెండువారాలలో మళ్లీ ఏదో తేలిపోవచ్చు" అని శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం గోఖలేహాలులో సిమ్లా సభనుగూర్చి మాట్లాడుచూ చెప్పారు.

రాజగోపాలాచారిగారిట్లా చెప్పారు:- అసలీ వేవెల్ ప్లాను ప్రకటించేసరికి నేను ఆనందించాను. నేను చెప్పినదట్లా 'కాదంటూన్నవారు దీనికి ఒప్పుకుంటారా అని భయపడ్డాను, కాని కిమిన్నాస్తి అనకుండా వారంతా హర్షించారు. సూట్లాడకుండా సభకు వెళ్లటం తెలిచిన బోనులో ప్రవేశించడమేనని ఆక్షేపించినవారు లేకపోలేదు. ఏమిచేసినా, పరిస్థితులు ఎట్లా ఉన్నా విమర్శించడమే ధోరణిగా పెట్టుకున్నవారు మాత్రమే అట్లా అన్నారు, సిమ్లాసభను పిలవటంలోనే ఇప్పటి వైస్రాయి కార్యపర్గం ఆసమర్థమని బ్రిటిషువారే ఋజువు చేసుకున్నారు. అందువల్ల ఇవాళగాకపోతే రేపైనా వారిని తప్పించి తీరాలి. ఈ సభ విఫలమైనదని మళ్లీ వాళ్ల దగ్గరికే పోతామనటం దేశంలో నియంతృత్వాన్ని, తుదా గ్నిని వ్యాఘులను ఆవాహన చేసినట్లే అవుతుంది. దేశంలో ఇప్పుడున్న అధ్వాన్నస్థితి ఇప్పటికన్న విశాలంగా బాధ్యతగల ప్రజాప్రతినిధులకు వప్పజెప్పటం వల్లనే పోతుంది.

నేను అనుకున్న తావునుంచి తనువేరాక పోయేసరికి నాకు కొంచెం పిచ్చెక్కలిగింది. అనుకోని తావునుంచి ఆటంకం వచ్చింది. పేచీ ఎక్కడ వచ్చిందంటే ముస్లింసభ్యులందర్నీ నిమంత్రించే అధికారం నాదనని జిన్నా అన్నాడు. అది వల్లకాదని వైస్రాయి అన్నాడు. అంతే జిన్నా సబలైన మనిషి, సమాధానానికి వచ్చేమనిషి కాదని గ్రహించాడు. జిన్నా జాబితాదేం పంపలేదు. అంతా జాబితాలు పంపితే గాని వైస్రాయి జాబితా ప్రస్తావ ఎట్లా స్తుంది. వేవెల్ పెద్దమనిషి కాబట్టి ఎవ్వరినీ ఏమీ అనకుండా కాంగ్రెసు సమాధానవైఖరికి మెచ్చుకొని నింద తనమీదనే వేసుకున్నాడు, సమాధానమనేది సాంతం సాధ్యంగాకపోయినా తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు తనమైన సమాధానం కుదరాలి. అంగుకుగూడా జిన్నా సమ్మతించ అన్నాడు. అందువల్ల ఇప్పుడేమీ కాదని వైస్రాయి అన్నాడు.

అయితే సిమ్లావదిలి వస్తుటికంటి బజులల్లా సాహెబ్ రోడ్డులో మా ఇంటికి చేరేదాకా ఇకముందు మాటేమిటి అని ప్రతివారూ అడుగుచున్నారు. జిన్నా కలిసి రాకపోతే దేశమంతా పెనక ఉండిపోవలసిందేనా అని నేను మొట్టమొదట్లో వైస్రాయిని విమర్శించాను. కాని ప్రశాంతంగా ఆలోచిస్తే ఆ ఉద్రేక సమయంలో త్వరపడి ఏమున్నా చేస్తే మాట వచ్చేమాటభాయమే. అందుకోసం కొంచెం రమాయించుగూడా అవసరమే. ఎదురుగా మెహాన్ని సాచి కొట్టారా, పెనకనుంచి పొడిచారా అన్న తర్కం మనకవద్దు. ఎమెరీ ప్రేరణవల్ల వ్యవహారాన్ని వేవెల్ రెచ్చగొట్టాడా, లేక స్వయంకృతా పరాధమేనా? వేవెలూ, ఎమెరీ భిన్న పదార్థాలుగా కనిపిస్తున్నా ఇద్దరిస్వరూపం ఒకటేనా! ఈ విధంగా ద్వైతాద్వైత రాద్ధాంత సిద్ధాంతల చర్చ నిష్ప్రయోజనం. చివరికి ఫలితం మటుకు క్రిస్తు రాయబారంలాగే ఇవి విఫలమైనవి.

మనకు మళ్లే బ్రిటిషువారూ మానవమాత్రులే. వాళ్లలోనూ, ప్రోహులూ, సత్పురుషులూ ఉంటూఉంటారు. ఇవాళ ద్రోహి, రేపు మంచివాడు కావచ్చు. ఆరేళ్లపాటు ప్రళయ ఘోరమైన జర్మను బాంబులకు సరిఅయి, నానావ్యథలూపడ్డ బ్రిటిషు ప్రజ, టోరీల పాలనతో విసిగివేసారిపోయింది. అందువల్ల లేబరు లిబరల్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చు. ఎవరుగెల్చినా వేవెల్ ప్లాను అమలుచెయ్యటమో, నిలిపివెయ్యటమో నిర్ణయించి తీరాలి. మీరూమీరూ కలిసిరాలేకు కాబట్టి మళ్లీ మా పాలకార్యవర్గానికే పొతామనవచ్చు. అది సబబుకాదు. అట్లాచెయ్యనే భారతప్రజ ఎంతపోయి అంటారో అందరికి విదితమే. పోతే మత సమస్యను తాత్కాలికంగా తుంగలో తొక్కి వీనును తప్పెంది, ఇతర జాతీయ సంస్థలలో ప్రభుత్వాన్ని నిర్మించవచ్చు. ఇది వినా గత్యంతరం కనిపించదు. ప్రస్తుతం బ్రిటిషుప్రభుత్వం త్రిశంకు స్వర్గంలో ఉంది. రేపు సాయంత్రమునకో, ఎల్లుండి ఉదయానికో ఏపథకం అధికారంలోకి వచ్చేదీ తేలిపోతుంది. రెండు వారాల్లో మన సంగతిగూడా ఏదో తేలిపోతుంది

భారతదేశంలోని జాతీయవాదులంతా దేశం బాగుపడాలంటే జాతీయ ప్రభుత్వం అగత్యమంటున్నారు. జిన్నాగారి మతం జాతీయవాదం భిన్నమనుకోండి. మిగతా మైనారిటీలంతా కాంగ్రెసుతో కలిసేవారే కాబట్టి నాదారి నాదే నరిటాడాయన. నాకమిటి అంటే నేనే. ముస్లింలందర్నీ నియంత్రించాలి. దానికి తీసుకులేదు. అని పట్టుబట్టాడు. బ్రిటిషులో సబలైన ప్రభుత్వంవస్తే ఈ సత్యాన్ని గుర్తించాలి. గుర్తిస్తుంది గూడా. ఒక్క మనిషికోసం దేశమంతా నాశంచేస్తామా. నేను ఆశావాదిని. త్వరలోనే ఈప్రతిష్టంభన పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాను.

బి. యల్. మిత్తర్ అభిప్రాయము

బరోడా, జులై 24: సంస్థానములో స్థితిగతులను సింహావలోకనము చేయడానికి పూర్వము బరోడా ప్రధానమంత్రి సర్ బి. యల్. మిత్తరు ప్రసంగిస్తూ "సిమ్లా సమావేశము భగ్నము అయిపోవడానికి ఎవరుకారకులయి నప్పటికిన్నీ ఆ సమావేశము భగ్నము అయిపోయినందువల్ల హిందూదేశ స్వాతంత్ర్యము చెనక పట్టినదనే అనకోవలెను. స్వాతంత్ర్య లక్ష్యము కోసము ఇకముందయినా తెలివి తేటలతో ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పినాడు.

ప్రభుత్వము పూచి

ఆచార్య కృపలాని

అలహాబాదు, జులై 23: "సిమ్లా సభ భగ్నము అయిపోవడానికి పూచీ అంతా గవర్నమెంటుదే. ముస్లిములీగు ప్రభుత్వము వారు సృష్టించింది. అది రంగములోకి వచ్చింది," అని ఆచార్య జె. బి. కృపలాని ఉపన్యసిస్తూ చెప్పినాడు. ఈ రోజు సాయంత్రము అలహాబాదు విద్యార్థి కాంగ్రెసు సమావేశములో కృపలాని ఉపన్యసించినాడు. ఈయన అలహాబాదులో ఉపన్యసించి మూడు సంవత్సరములు అయిపోయింది. ఈ యన ఉపన్యసిస్తూ ఇంకా ఈ విధముగా చెప్పినాడు.

"దస్చిల్-అమెరి-వేవెల్ మొదలయిన వారు చెప్పినవాటిని బట్టి - తరువాత జరిగిన చర్యలను బట్టి ఇండియాలో రాజకీయ ప్రతిష్టంభనము తొలగించడానికి హిందూ ముసల్మాను ఐకమత్యము మొదటి మరకు అని చెప్పకూడచిన పద్ధతిని సార్వభౌముని ప్రభుత్వమువారు పాటించినట్లు లేదని సమ్మతులనిపిస్తూవుంది. హిందువులు-ముసల్మానులు ఏకము అయితేనేప్ప రాజ్యాంగ విధానాన్ని మార్పు చేయడానికి వీలులేదని చెప్పి చెప్పి బ్రిటిషువారు విసుగెత్తిపోయినారు" అని కృపలాని చెప్పినాడు.

లండన్ స్వరాజ్యహౌస్‌వారి సూచన

లండన్, జులై 24: సిమ్లా సమావేశము భగ్నముఅయిపోయినందున లండన్‌లో "స్వరాజ్య హౌసు" వారు ఈవిధముగా ప్రకటన చేసినారు:

"సిమ్లా సమావేశ వైఫల్యముతో అంతా తీరిపోయిందనేట్లయితే హిందూ స్వాతంత్ర్యనిగ్రహము అల్పసంఖ్యాక సంఘము వారు చేసినారని అనుకోవలసివస్తుంది."

ముందుగా రాజకీయ ఖయిదీల నందరినీ విడుదల చేయవలెను. కాంగ్రెసు సంఘము మీద ఉన్న నిషేధాన్ని తొలగించవలెను. భారతదేశము అంతటా పౌరస్వత్వహక్కులను సంపూర్ణముగా అంగీకరించవలెను. రాష్ట్రాలలో తిరిగి ప్రజాప్రభుత్వాలను ఆరంభించవలెను. కేంద్రములో ప్రధాన రాజకీయపక్షాల వారితో పరిపాలనము ఆరంభించడమున్నూ ముస్లిలీగువారు వస్తే వారినిన్ని చేర్చుకోవడమున్నూ జరగవలెను.

ప్రస్తుతంమార్పులుజరుగవు

సిందు మంత్రివర్గంలో

బొంబాయి, జులై 24: 1943 సం॥ మార్చిలోపుగా సింధు మంత్రివర్గములో యెట్టి మార్పులుజరుగు అవకాశములేదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడును, సింధు కాంగ్రెస్ నాయకుడును అగు జయరామ్‌దాస్ దౌలత్‌రాంగారు చెప్పిరి. ప్రతి మంత్రివర్గము తమస్థితి అస్థిరముగా కనబడినప్పుడు అత్యవసరమను బజ్జెను సమావేశము తప్ప మరెట్టి సమావేశము జరుపకుండు అక్రమపద్ధతి నవలంబించు చుండినన్నీ, ప్రస్తుత మంత్రివర్గం గూడ ఈ పద్ధతినే అవలంబించుచునిన్ని ఇంకా కొన్నిమాసములకు గాని విధిపరమైన ఉద్దేశ్యములు ప్లానులు స్పష్టము కావనిన్నీ వారనిరి. ఫానిస్ కాంగ్రెస్ వారుల పంథా కాంగ్రెస్ పార్లమెంటరి బోర్డు సలహా పై ఆధారపడియుండును. కనుక పుగా కాంగ్రెస్ వారులు రాష్ట్రప్రజల అభివృద్ధికై ఏయ కార్యక్రమమును నిర్ణయించి కొనసాగింపవలెను. పరస్పర తీవ్రవిమర్శలకు ఆస్కారియుండరాదు' అని జయరామ్‌దాస్‌గారు చెప్పిరి.

పంచాయతీ ఎన్నికలు

కాంగ్రెస్‌తో కమ్యూనిస్టుల పోటీ

నాయకుల ప్రచారము

గుంటూరు, జులై 23: ఈ సమీప గ్రామం తాడికొండ పంచాయతీబోర్డు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకును, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకును పోటీ తీవ్రంగా జరుగుతున్నది.

కాంగ్రెసుఅభ్యర్థులను ఎన్నుకోవలెనే ప్రచారసభ నిన్న సాయంత్రం తాడికొండ కాంగ్రెసుసంస్థ పరిసమందిరంవద్ద ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన జరిగినది. దేశభక్త కొండా వేంకటప్పయ్యగారు కాంగ్రెసుచరిత్ర చెప్పి 1942 కమ్యూనిస్టు పార్టీ ఏవిధంగా ప్రజలకు, కాంగ్రెసు సంస్థకు మోసంచేసినది విపరిస్తూ తాడికొండప్రజలు కాంగ్రెసుఅభ్యర్థులకే ఓటు నివ్వవలె నన్నారు.

కాంగ్రెసు అభ్యర్థులందరిని గెల్పించే భారము తాడికొండ ప్రజలమీద నున్నదని ఉన్నవ లక్ష్మీనారాయణగారు చెప్పారు.

మున్సిపల్ ఎన్నికలు

వ్యక్తిగతంగా పోటీ చేయవచ్చునని అజాద్

న్యూఢిల్లీ, జులై 23: 'మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలలో కాంగ్రెస్ వాదులు వ్యక్తిగతంగా పోటీచేయవచ్చును, అని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్‌గారు ఢిల్లీ కాంగ్రెస్ ప్రచారకమిటీ శ్రీ పూర్ణచందు జెయిను గారికి తంతిమూలకముగా తెలియజేసిరి. జెయినుగారు ఢిల్లీ మునిసిపల్ కౌన్సిలు ఎన్నికలలో పోటీచేయదలచి, కాంగ్రెస్ వాదులు మునిసిపల్ ఎన్నికలలో పాల్గొనవచ్చునా, కూడదా అని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులకి వ్రాయగా వారు పైవిధంగా సమాధాన మొసంగిరి.

మదరాసు రేడియో

జూలై 28 శనివారం

(వి. యు. యం, 211 మీ.) ఉ॥ 8.30. మ॥ 2.30 సునిల్ కుమార్ ముకర్జి (మురళి) మ॥ 2.10 ఏ. ఐ. ఆర్ విద్వాంసులు (వీణ) మ॥ 2.15 సా॥ 5.30: రాజం, సుందరి. మ॥ 3.0 రికార్డులు. సా॥ 6.0 లయచిత్రం సా॥ 7.15 ఏ, వెంకట్రామన్ రా॥ 8.0 కివ యార్ యస్. మీనాక్షిసుందరంపిళ్ల రా॥ 10.0 రికార్డులు.

మదరాసు ఉ॥ 7.40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7.0 గీతావళి సా॥ 7.15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 పి. జి. వెంకట్రామయ్యర్ (ఫిడేలు) 6.0; యం, యస్. నటరాజ భాగవతర్ రా॥ 8.0; మదరాసుకోవలె రా॥ 10.0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 26:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెడినవప్పు డిటో అప్‌సువెం 80 0-0 81-0-0 చేతవెనగమూటె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కురకం స్థానులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో నహా) డ. 170-0-0 చెంకాయమూటె 38 పౌనుగం డజ్జా 1-కి 20-12-9 కొబ్బరికాయలు (పిలోసురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొబరాచెరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0 దక్కెర: కాన్సు డ 52-6-1 53 0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (పల్లరదర) 54 0-0 పెల్లా బంగారు తులం 78 15-0. పీపువెండి తులము 100-కి (రెడి) 137-8-0 తులం వెండి 1-కి 1-6-6.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 25:

వెండి వ్యాపారం మందంగా సూచిస్తూ అటి వ్యాపారం జరిగెను: నిన్నటిధర నేటి ధర

హాజరు	25¼	25¼
వాయిదా	25¼	25¼

బంగారు

సుందరమైన బంగారుకడ్డీలు దాన్ను 1-కి

హాజరు	పా. 8-12-3	పా 8-12-3

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూలై 25:

వేరుసెనగలు కొలొమాండల్ వప్పు – ఇండియా. తూర్పుకోస్తా వరుకు ఉన్ను 1 కి నామకం

నిన్నటిధర	నేటి ధర
పా. 34-0-0	పా. 34-0-0

3 దో వర్షముకోస్తా వరుకు ఉన్ను 1 కి నామకం

పా. 34-0-0	పా 34-0-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 25

న్యూయార్కు దూది: లోపలి 32.83/32 83 డిసెంబరు 22.85 / 22.85 జనవరి 22.82 / 22 82 మార్చి 22 85 / 22.83 మే 22.83/ 22.83

మిడ్లింగ్ హాజరు	23.26
అర్లీయరు (గరిష్టధర)	22 84
(కనిష్టధర)	22.77

ఆర్లీయరు వాయిదా ధరలు

జులైలో బంధం నెం	22 78
,, ,,	22 78
జులై ముగింపు నెం	22.82
నిన్న ,,	22 79

పేరు గాంచిన నవీన ముత్యములు

విలువనుబట్టి పేరొందిన చక్కని ఆభరణము

అనేకమంది యిండ్లలో మిక్కిలి ప్రీతిగా వాడబడుచుండుటచేత అంతరంగెయీ సొగసైన ఆభరణమునకు యెక్కువ ప్రశంస వుండబోదు. మా స్టాలులో మీకు నచ్చే అందమైన ముద్యాల వరుసలు కలవు. మీరు తప్పక వచ్చి మా ప్రదర్శన గదులను చూడవలె నని కోరుచున్నాము. పోస్టు ద్వారా వచ్చు ఆర్డరులు వెంటనే గమనింపబడును.

బాపాలాల్ అండ్ కో.,

పేరొందిన నగలవర్తకులు,

మదరాసు.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్ సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అని సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్స్" కాల్చకుండా వుండలేనంత మంచిసిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 4 అణాలు

మరిన్ని స్థానికముగా గాని, రాష్ట్రీయముగా గాని పన్ను అమలువున్నచోట అదనపుపన్ను.

WILLS'S SCISSORS CIGARETTES

9/149

పరిపూర్ణమైన కూడా ప్రఖ్యాతి గాంచిన బి.ఎస్.ఎ. కన్న మృదువుగా పోవు సైకిలును కొనజాలదు

సైకిలు మృదువుగా పోయిన నడపి చేయువారికి ఉల్లాసము గలుగును. వ్యాయామము, ఆనందము, రెండిని ఒకేసారి పొందెదరు. అందు చేత పరిమితిగల బి. ఎస్. ఎ. సైకిలును కొన ఇచ్ఛగింతుము.

ఈ ప్రఖ్యాతిగాంచిన సైకిళ్ల ఇప్పుడు అందరికి లభించుటమిక్కిలి కష్టము అయినను మీ తీరులు మీకు సహాయము చేయ దయచేయగలదు.

బి.ఎస్.ఎ. సైనికుల్లు మరియు మోటారు సైకిళ్లు.

బి.ఎస్.ఎ. సైకిళ్ళు బి. ఇంగ్లాండు.

BSA

Copyright. B.S.A. Cycles, Ltd. JW1(E)LTD.

Godrej గోద్రెజ్

ప్రజల భద్రత

గోద్రెజ్‌వారి రక్షణ పరికరాలలో మీ అమూల్యములను రాహుడునాడు. గోద్రెజ్ అతుకులులేని యినుపపెట్టెలు, తీగదుపెట్టెలు, జడ్జాన పెట్టెలు, నీరువాలు, అలమారులు, తాళములు.....యివి ఇతర రక్షణల రక్షణ పరికరములలో అధికమని అసమానమైన రక్షణ విశేషములుగలవి: హిందూదేశపు పరిపాలనకు చాలాదేశపు రక్షణకర్తయై యున్నందుకు గోద్రెజ్ మిక్కిలి సంతసించుచున్నది. ప్రభుత్వములు, బ్యాంకులు, వ్యాపారసంస్థలు, ప్రజలు, మన శుభ్రతకు పెండ పుండంతటను, వారి అమూల్య వస్తువులకు గోద్రెజ్ మీదనే ఆధారపడియున్నారు.

దాదాపు అర్ధశతాబ్దపు ఇంజనియరింగ్ అనుభవము: ఉక్కు కడిపిన రోహుడుల కలు దిరములగు నామానులను శ్రేష్ఠముగాను ఆనందాత్మకములుగాను తయారుచేయుటకు పూర్ణ సన్నాహములుజరిగిన గొప్ప ఫ్యాక్టరీల అధునిక యంత్రనిర్మాణము—అనుభవజ్ఞులై ఆరితేరిన 2,000 పనివాండ్రు మరియు ఇతర కార్మికులు—ఇవి గోద్రెజ్ కంపెనీవారి ప్రధాన లక్షణములు. ఇంతటి గొప్పతనపు నమ్మకముతో అనుభవ సిద్ధమైనవారి డిజైనులు రీతిగా మిల్ పదార్థములను, పరిగినట్లు ఉపయోగింపబడి తయారుచేయబడిన వస్తువులు తన బరువుపు మించిన అధిక దారుఢ్యముకల్గి గోద్రెజ్ వైభవి తగినట్లు విలువగలవిగా యున్నవి.



గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
బొంబాయి — కలకత్తా — మదరాసు — డెల్హీ — కాన్పూరు — హైదరాబాదు (దక్కన్)-
ఇండియా అంతటా ఏజన్సీలు కలవు.
మదరాసు: 134. బ్రాంచ్: హైదరాబాదు (దక్కను): 1239. అబిడ్స్ రోడ్.
హిందూదేశమున యంత్రయుగమునకు మార్గదర్శకులు.



మీ స్నేహితుడు బ్యాంకర్.

చందావేసిన మూలధనము రు. 4 కోట్లు
చెల్లింపబడిన మూలధనము రు. 2 కోట్లు
రిజర్వుఫండ్ $7\frac{1}{2}$ లక్షలు

మీ వ్యాపారంగురించి ఇతరులకంటె మీకు యెక్కువగా తెలుసునని మేము గ్రహించినప్పటికీ, మీ వ్యాపారవిషయమున గాని మీ ఆర్థిక సమస్యలకు గాని బహుశ్వాసు మీకు బైటి సలహా గూడ అవసరమై వుండును.

సర్వకాల సర్వావస్థలయందు మమ్ము వుపయోగించుకొనుచున్నారు. ఈ బ్యాంకును మీ స్నేహితునిగా చూచుకొనండి. కావలసిన సౌకర్యములు తోడ్పాటు యిచ్చుటకు సిద్ధముగా వున్నాము.

ప్రపంచములో అన్నివైపులా యేజంట్లు వున్నారు.

THE UNITED COMMERCIAL BANK LIMITED

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

జి. డి. బిర్లా: చైర్మన్.
జనరల్ మేనేజరు:—బి. టి. తాకూర్.
2, రాయల్ యెక్సుఛేంజి ప్లేస్, కలకత్తా.
బ్రాంచీలు, ఏజన్సీలు ఇండియాలో ముఖ్యమైన చోటులలో ఉన్నవి.
బ్రాంచి ఆఫీసు: మెయిన్ ఆఫీసు:
పాహుకార్ పేట, మద్రాసు. 310-11 లింగిచెట్టివీధి, మద్రాసు.
బ్రాంచి మేనేజరు: మెయిన్ ఆఫీసు మేనేజరు:
శ్రీ ఆర్. వేణుగోపాల్. శ్రీ కె. ఆర్. కె. అయ్యంగార్.

సురజ్‌మల్ వజ్రములు

313, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

రాష్ట్రవార్తలు

తిరుపతి

చిత్తూరు జిల్లా జవుళి కంట్రోలుఆఫీసరు జి. వేంకటేశ్వరరావుగారు 23 న తిరుపతి వచ్చి శంకర వీవింగుమిల్లును, కొన్ని జవుళి అంగళ్లను తనిఖీచేశారు.

కర్నూలు

శ్రీ. నూనుమంతరావుగారి అధ్యక్షతన 22 న జరిగిన సభలో కర్నూలు పట్టణం షెడ్యూల్డ్ తరగతుల విద్యార్థుల సంఘం స్థాపించారు. శివశంకరము అనువిద్యార్థిని అధ్యక్షుడై జరుగా నియమించారు.

గుంతకల్లు

రుద్రస్వాహాకార మహోమయజ్ఞము 19 నుంచి 21 వరకు గ్రామదేశ సర్వ ప్రజా శ్రేయస్కరాభిలాషతో సుబ్రహ్మణ్య స్వామి ఆలయమున పామిడి గోళ్లపల్లి రామకృష్ణశాస్త్రిగారి పెద్దరికమున వైభవంగా జరుపబడినది.

అత్తకూరు

అత్తకూరు గ్రామంలో లోగడ జరిగిన విద్యార్థులసభకు తాము అధ్యక్షత వహించలేదని పాలాది నారాయణశెట్టిగారు ఆంధ్ర పత్రిక 19 తేదీ వార్తకు సవరణ తెలుపుచున్నారు.

బౌరంగాబాదు

బౌరంగాబాదు ఆంధ్ర సంఘంవారు జులై 2 వ వారమున లక్ష్మీ నారాయణగారి అధ్యక్షతన సభచేసినపుడు సూర్యరావుగారు, విశ్వనాథ కృష్ణదేవరాయలుగారు, బి. వేంకట్రావుగారు స్వర్గీయ ముట్నూరి కృష్ణరావుగారిని సంస్మరించినారు.

బెంగుళూరు

మైసూరి ఆంధ్రమండలివారు 15 సాయంత్రం బి. హెచ్. జగదీశచంద్ర రాయలివారి అధ్యక్షతన సిన్లా సభలను గురించి సభచేశారు. వావిలాల శివావధానిగారు ఉపన్యసించారు. టి. పి. కాశీపతి శర్మగారి వందన వాచకముతో సభ ముగిసినది.

బారువ

సోంపేటనుంచి చింతల భీమరావుగారు యిలా తెలుపుచున్నారు: ఎన్‌స్టెంటులేబరు ఆఫీసరుపై కాంగ్రెసీకులు ఆరోపించిన నేరములను శ్రీకాకుళం రివిన్యూ డివిజనల్ ఆఫీసరు యం. వి. యన్. కృష్ణరావు నాయుడుగారు బారువ మకాములో విచారించ నారంభించినారు. తిరిగి మరొకసారి విచారించవలసియున్నది.

పత్తికొండ

పత్తికొండ తాలూకా గోనేగండ్ల గ్రామములో స్థలంకొలతకోసం తహసీల్దారు సి. బాలన్నగారు జులై 17 న పోయి కొలతచేయిస్తూఉండగా కొందరు కొట్టబోయి పైకియెత్తి వచ్చారని పోలీసువారు ఆరుగురిని అరెస్టుచేసి జామీనుపై విడిచారు. కేసు విచారణలో ఉన్నది.

చివ్వలూరు

వేదశాస్త్రము లభ్యసించి సంస్కృత భాషలలో అపార ప్రావీణ్యము గడించి 25 సంవత్సరములమించని చిన్నవయస్సనే కాలధర్మము చెందిన శ్రీ కుప్పా వెంకటప్పశాస్త్రిగారి స్మారకార్థము వారి స్వగ్రామము చిలువూరులో జూన్ 17 న సంస్కృత పాఠశాల ప్రారంభోత్సవము చేయడమైనది.

నంద్యాల

డాక్టరు కైపసు బ్రహ్మణ్యంగారి అధ్యక్షతన 17 న జరిగిన నంద్యాల పత్రికా విలేఖరుల సంఘ సమావేశములో స్వర్గీయ ముట్నూరి కృష్ణరావుగారిని స్మరించినారు. సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు కొన్ని పత్రికలను నిషేధించినందుకు అసమ్మతి తెలిపి సదరు నిషేధాజ్ఞలను రద్దు గావింప గోరినారు.

పాలకొల్లు

అసరాలు సరుకు నిలవ జాస్తిగా ఉన్నను విడుదలచేయక సీలువేసి బిగింపు చేస్తున్నారు. అవసరం కల జనసామాన్యానికి లభ్యం కాకుండా పోతున్నవి.

కంట్రోలు రేటులు వదలి హెచ్చు రేటుకు అమ్ముతూ ఉన్నంతవరకు కట్టెపుల్లలు ధారాళంగా దొరికేవి కాని ఖరారు ధరకు అమ్మవలెనని మరతుచేయగా పదిహేను రోజులనుంచి కట్టెలకరువు ఏర్పడి ప్రజల అవస్థ దుర్భరం అవుతున్నది.

నరసరావుపేట

కెలసరి నరసరావుపేటకు అందిస్తూ ఉన్న 25 బస్తాల పంచదార కోటాను తగ్గించి 16 బస్తాలు మాత్రం యిస్తూ ఉన్నందున సహజంగా ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. జనాభాకు తక్కువైన సత్తెనపల్లికి 20 బస్తాలు చక్కెర అందుచున్నది.

రాజమండ్రి శ్రీ హరనాథ ఆర్ట్సు కెంటరువారు భళిలే నాట్య ప్రదర్శనంచేశారు. రాజమండ్రి నాట్యమండలివారు లీకప్పలో కుపాను అనే హాస్యజాటకం ఆడారు. రెండు ప్రదర్శనములు హృద్యంగా సాగినవి.

ధర్మవరము

జట్టులకోటా చాలదు, హెచ్చించవలెనని ధర్మవరం వస్త్ర వ్యాపార సంఘంవారు 21 న అనంతపురంజిల్లా వస్త్రార్థికారి వచ్చినపుడు తెలుపుకున్నారు.

రాయలసీమ బ్యాంకు కార్యవర్గ సమావేశము 22 న జరిగినపుడు ఏ. రాయప్ప, హెచ్. సీతారామరెడ్డి మున్నగు ప్రముఖులు వచ్చారు.

కడప

సర్కారువారి చేకాగితం తయారీ శాలలలో పిప్పినుంచి కాగితములీసే విద్యలో పోటీ జరగగా యం. సుబ్బారెడ్డిగారు గెలిచారు. జిల్లా కలెక్టరు యం. శేషాద్రిగారు అతనికి గ్రాఫీ బహుమతిగా ఇచ్చారు.

శివపోమణాలయమున జరిగిన రెడ్‌క్రాస్ సభలో జిల్లాకలెక్టరు యం. శేషాద్రిగారు రెడ్‌క్రాస్ అధ్యక్షులుగా ఎన్నిక అయినారు. వివిధ విద్యాసంస్థలలో జూనియర్ రెడ్‌క్రాస్ సంఘములు స్థాపించుటకై జిల్లా విద్యాధికారి అనుమతి కోరుచూ తీర్మానించారు.

నూజివీడు

తోపల్లె వేంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షతన 22 న జరిగిన సభలో పురుషుం దిరము, సోషల్‌క్లబ్, పుస్తక భాండాగారముల వార్షికోత్సవములు చేశారు. ఆచంట నారాయణశర్మగారి అధ్యక్షతన ఎన్నికలు జరిగినవి. సాయంత్రం మహాసభలో ఉయ్యూరు కుమారరాజావారు గాంధీ ప్లానును గురించియు, తిరుపతిగారు గీతా సందేశము-అరవింద భాష్యము అనే విషయమును గురించియు ఉపన్యసించారు. పురమందిరం అధ్యక్షులు యర్రోజు మాధవాచార్యులుగారు నివేదిక వినిపించారు. కృష్ణరాయ బృందమువారి వినోదనాటికా ప్రదర్శనముతో సభ ముగిసినది.

మార్కాపురం

జనాబ్ పి. కమాల్‌ఖాన్ సాహెబుగారు అధ్యక్షులుగను, యం. పేరాయరెడ్డి, జి. వెంకటరెడ్డి, యస్. ముత్తుజాలిసాహెబుగార్లు సభ్యులుగను మార్కాపురం పంచాయతీకోర్టు ఎన్నికలు 17 న జరిగినవి.

మార్కాపురంలో పేంచేసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామివారి దేవాలయములో అనాదిగా జరుగు శేఖారు వగైరా ముఖ్యాదులు మామూలుగా జరుగుచుండవలెనని 21 న తర్కపైయాకరణ శ్రీమాన్ రోరం తిరుమల వరదాచార్యులవారి అధ్యక్షతన జరిగిన సభలో తీర్మానించారు. దేవాలయ పవిత్రతకొరకు సంప్రోక్షణసహా జరుగవలెనని సభాధ్యక్షులు చెప్పారు. రాత్రి ఉత్సవసందర్భమున జరిగినసభలో ధర్మకర్తలు ఒకవర్గంగాను ఇతరులు కొందరు మరొకవర్గంగాను తెలుపగా కొందరికి అసంతృప్తికలిగి వెడలిపోయారు.

బందరు

శ్రీ లక్ష్మీనృసింహం సోమయాజి వైశ్య సమాజం హాలులో తటవర్తి నాగభూషణం వుగారి అధ్యక్షతన 12 న పురవర్తకులు సభచేసి ఆంధ్రచేంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి టి. వి. ఎతిరాజులు సెట్టిగారిని సన్మానించారు. నూలు, వస్త్ర, వ్యాపారి సంఘాలవారు సన్మానపత్రములు సమర్పించారు. ఎతిరాజులుగారు బదులుచెపుతూ ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్స్ స్థాపనాభివృద్ధులను వివరించారు. యుద్ధానంతరం పరిశ్రమాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము సాయం చేయగలదు కనుక వర్తకులు, ధనికులు ఇప్పటినుంచీ అందుకవసరమైన ప్రయత్నంచేయవలెనన్నారు. మోటమర్రి లక్ష్మీనారాయణ శాస్త్రిగారి వందనవాచకంతో సభముగిసినది.

ఆదవాని

ఉరుకొండ వీరన్న దేవస్థానమునకుబండి త్రోవలేనందున చాలకాలముగా ప్రజలు రోడ్డు వేయించవలెనని జిల్లాబోర్డువారికి మహజర్లు పెట్టుకుంటూవచ్చి సదేండ్లయినది. అనేక గ్రామాలనుంచి వేలాదిజనులు శ్రావణమాసంలో వచ్చే ప్రాచీన సుప్రసిద్ధ క్షేత్రము యిది. జులై 16 న బి. రామన్నగారు లోకల్‌బోర్డు ఎస్టేంటు ఎంజినీరు సంగప్పగారిని తోడుకొనిపోయి ఆబాట వేయవలసిన ప్రదేశం చూపినారు. జిల్లాబోర్డు మెంబరు శ్యామశెపర మేశ్వరప్పగారు జిల్లాబోర్డులో తన ప్రయత్నం చేస్తామన్నారు.

హొసపేట

మ్యూనిసిపల్ గర్ల్స్ ప్రాథమిక పాఠశాలను మిడిల్ స్కూలుగా మార్చి తరగతులు ప్రారంభించినారు.

తక్కువ తూకం రాళ్లు ఉపయోగిస్తున్నారని 8 మంది కటికవాండ్రపై గల కేసును హుళిసపేట సబ్ మేజస్ట్రేటు విచారించి రు 100 మొదలు 125 లు వరకు జరిమానా వేశారు.

హుళిసపేటలో కలరా ఉన్నది. గ్రామదేవత జాతరదేని 20 సంవత్సరాలు కావస్తున్నది. ఈ మారి గ్రామదేవత జాతర జరుప యత్నిస్తున్నారు.

సుప్రసిద్ధ పిఠాపుర వైద్యము

అద్భుత వీర్య వృద్ధికి
శ్రీ కృష్ణానంద ధాతువృద్ధి లేహ్యము
బంగారము చేరియున్నది 20 తు॥ డబ్బి 8-8-0
సర్వవిధ నంజులకు దివ్యౌషధము
నెల 1-కి 3 మందుల ఖరీదు రు 10-8-0
గనేరియార్కం 4 రెట్లు రు 5-0-0
పోస్టు బట్టలు ప్రత్యేకము.
డా॥ రాపర్తి గంగారాయుడు అండ్ సన్సు
ట్రాంచెస్ — తెనాలి, గుంటూరు.

అధికాహారము కీడు చేయును

సున్నితమైన శరీరతత్వంగల పిల్లలవిషయంలో ఇది ముఖ్యముగా గమనించవలసిన విషయము. అమితంగానూ లేక ఎప్పుడుపడితే అప్పుడు ఆహారం ఇవ్వటంవల్లనూ, జీర్ణకోశములు దెబ్బతక్కారణమువలన లివరు పెద్దదగును.
ఈ సంగతి గమనించక పోయినా, సరియైన చికిత్సచేయక పోయినా, చాల ప్రమాదము సంభవించవచ్చును.

కీడు లక్షణములను తెలిసికొనవలెను

అప్పుడప్పుడు ఉష్ణము తగులుట. మలబద్ధకము లేక విరేచనములు లేక వాంతులుఅగుట, ఆకలి లేకపోవుట, కడుపుపెద్దదగుట, దుడుకునానుండక చిరచిరలాడుట.

అపాయాన్ని ఆరంభంలోనే అణిచివేయవలెను.

మైలక్షణములు కనిపించిన తక్షణమేజమ్మివారి లివర్‌క్యూర్ వాడిన, ఆకలిరక, శ్రమ, అనవసరపు ఖర్చులులేకుండా వ్యాధిని మదిరించుటకవకాశములుండవు.

జమ్మి వారి లివర్‌క్యూర్

మసిపిల్లలలివర్ & ప్లీహమును వ్యాధులను కడుదున్ను.
మందులషాపులలో దొరకును.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు — మద్రాసు.
బ్రాంచీలు — బొంబాయి — కలకత్తా — లక్నో — తిరుచినాపల్లి — బెంగుళూరు — విజయనగరం.

J.62 TL



ఇప్పుడు అతడు అనేక విషయములను నేర్చుకొంటున్నాడు, గాని లైఫ్ బాయి ప్రతిరోజు వాడటంవల్ల కలిగే వుపయోగము మరియే యితర విషాయాల్లోను పొందడు. వాని తల్లి నేర్పిన పాఠమువలన "మురికివలని అపాయము" నుండి అతడు కాపాడబడుటచే ఆమె గర్వపడుచు సుఖించవచ్చును. యే మాత్రము శ్రద్ధవహించకపోయినను మురికివలని అపాయము ఎదుర్కొనుటకు సిద్ధముగా వుంటుంది.

లైఫ్‌బాయ్ యంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది ఇది యంచి అలవాటు

LIFEBUOY SOAP

L.77-169 TL — LEVER BROTHERS (INDIA) LIMITED



వాస్తవము, ఆ కట్టడములో మూడింట ఒకవంతు ఇండియా దేశముదల్ల లభించినది ఎందుకనగా తెలివిగల ఆ యింటి యజమాని రన అదనపు ఆదాయమును నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో దాచుటకు నిర్ణయించినాడు. తాను దాచుకొనిన పైకముమీద ఆయనకు లభించనపడ్డి ఇంటి నిమిత్తము ఆయన చెల్లించిన పైకములో మూడికి 50వంతులయ్యెను.

నేడు నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులు ఏదైన ఇతర సురక్షితమైన పెట్టుబడి రంగెం మంచిపడ్డిని ఇచ్చును

కొంత పైకమును దాచుకొన కంగేవారు రూ. 5లకు ఒకసర్టిఫికెట్టునుకొనవచ్చును. లేక ఒకొక్కటి అ. 4 అ, 8 రూ. 1 చొప్పున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్టులను స్టాంపులను గవర్నమెంటువారే నియమించబడినవి అధికారముపొందిన ఏ ఏజెంటుదగ్గరైనను లేక సేవింగ్సు బ్యూరోలోను, పోస్టాఫీసులోను దొరకును.

నేడు దాచుకొనగోరు ఏ మనిషియైనను అట్లు తానువాడుకొను ప్రతి రూ. 10లు 12 సంవత్సరకాలములో రూ. 15లు కాగలవు. ఈ విధమునకనధాని ధాన్యమునకు నిశ్చయముగా పునాదినివేయగలరు. పొదుపుచేయుచు డబ్బును హుండెట్టుకొనుటకు ఇదియేసమయము. ఎందుకనగా ఇప్పుడు సంపాదన ఎక్కువగానున్నది. మీరుచేతనైనంతకూడబెట్టి

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులను కొనుడు

☆ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
☆ నూటికి $4\frac{1}{2}$ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును. దీని మీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.
☆ చేరినవడ్డీతోకూడ మూడు సంవత్సరముల తర్వాత డబ్బును పుచ్చుకొనవచ్చును (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు

AAA 125